



కీర్తనలు


భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తన








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. మహానుభావులైన సాధకులు, జిజ్ఞాసువులు జ్ఞాన ప్రచారార్థం తాము సేకరించిన విలువైన గ్రంధాలను **ఆర్కైవ్** వెబ్ సైట్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ సైట్(https://archive.org), గూగుల్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **ఆర్కైవ్** వారి వెబ్ సైట్: https://archive.org/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో సాధకులు,జిజ్ఞాసువులు **ఆర్కైవ్** వెబ్ సైట్ ద్వారా అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు.వారిని సంప్రదించగలరు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) **- సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు*

ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

https://archive.org/



అతి విశిష్టం ఈ దానం!



"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ

సంకీర్తన రవళి

(స్వర సంపుటి)

స్వర కర్త
'సంగీత కళానిధి'
గుంటి నాగేశ్వర నాయుడు
ప్రధాన గాయకులు: అన్నమాచార్య ప్రాజెక్టు
తిరుపతి

సంపాదకుడు
శ్రీ బి.ఎస్. రెడ్డి (భూమన్)
సంచాలకులు, తి.తి.దే. 'శ్వేత' తిరుపతి

ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
2007

ముందుమాట

కలియుగ కల్యాణ చక్రవర్తియైన శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహ విశేషంతో తిరుమల తిరుపతి దేవస్థానములు చేపట్టి నిర్వహిస్తూవున్న అనేక ధార్మిక ప్రణాళికలలో గ్రంథప్రచురణ అనేది అత్యంత ముఖ్యమైన కార్యక్రమం.

"తాళ్లపాక అన్నమాచార్య ప్రాజెక్టు" వంటి వాటిద్వారా ప్రజానీకానికి అత్యంత ఉపయుక్తంగా కొనసాగింపబడుతూ వున్న తిరుమల తిరుపతి దేవస్థానముల ధార్మిక గ్రంథ ప్రచురణ ప్రచార కార్యక్రమం - ఇటీవలి కాలంలో బాగా ఊపందుకొన్నది. ఈ ఉదాత్త సంకల్పంతోనే తిరుమల తిరుపతి దేవస్థానములు "శ్వేత" సంస్థలో ఇటీవలనే "తరిగొండ వెంగమాంబ వాఙ్మయ ప్రాజెక్టు"ను శాశ్వత ప్రాతిపదికన నెలకొల్పటం జరిగింది.

ఇబ్బడి ముబ్బడిగా వెల్వడుతూవున్న తిరుమల తిరుపతి దేవస్థానముల ధార్మిక ప్రచురణల దిశలో ఇప్పుడు వెలుగు చూస్తున్న "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తన రవళి" అనే ఈ ప్రచురణ పెక్కు విధాల ప్రత్యేకతను సంతరించుకొన్నది.

'సంగీత కళానిధి' శ్రీ గుంటి నాగేశ్వరనాయుడుగారు (ప్రధానగాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానముల అన్నమాచార్య ప్రాజెక్టు) తరిగొండ వెంగమాంబ రచనల్లో నుండి మధురాతి మధురాలైన ఇరవైయైదు సంకీర్తనలను ఎన్నుకొని, వాటికి

స్వరకల్పనను సమకూర్చి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినారు. అనుభవజ్ఞులైన వీరి కృషిఫలితంగా ఇటువంటి కృతులు ఇతోధికంగా వెలుగు చూడగలవని ఆశిస్తూ, వారిని అభినందిస్తున్నాను. ఈ "సంకీర్తన రవళి" అఖిలాంధ్ర జనావళికి ఆహ్లాదదాయి కాగలదని ఆకాంక్షిస్తూ వున్నాను.

తిరుపతి
8-8-2007

బి. కరుణాకర రెడ్డి
తిరుమల తిరుపతి దేవస్థాన
పాలక మండలి అధ్యక్షులు

నామాట

శ్రీనివాసుని భక్తకోటిలో విశిష్టమయిన స్థానాన్ని అలంకరించిన మహనీయ మహిళామతల్లి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ.

ఈ భక్తకవయిత్రి వెలయించిన అష్టాదశకృతులలో సగపాలు 'యక్షగానాలు'గా విస్తరిల్లి వున్నాయి. ఈ దేశీయ నాటక రచనలు అన్నీ సంగీతం, సాహిత్యం (ధాతు, మాతువులు) - అనే ఉభయ రంగాల్లోనూ ఆమె అందేవేసిన చేయి - అనే సత్యాన్ని వేనోళ్ల చాటుతూ వున్నాయి.

మధుర కవితారస వాహినులైన ఆ రచనలనుండీ, వెంగమాంబ ఆ యా సమయాల్లో ఆశువుగా ఆలాపించిన ఆధ్యాత్మిక గీతాలు, తత్త్వాలు మున్నగువాటనుండీ ఎంపిక చేసిన పాతిక సంకీర్తనల స్వర సౌరభ సహిత సుమావళి ఈ "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తన రవళి". తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్టు ప్రధానగాయకుడు 'సంగీత కళానిధి' శ్రీ గుంటి నాగేశ్వరనాయుడు గారు ఈ పాటలను ఎన్నుకోవటంలోనూ, వాటిని సముచితంగా స్వరపరచడంలోనూ ప్రదర్శించిన భక్తి, శ్రద్ధలు మిగుల అభినందింప దగివున్నాయి.

తిరుమల తిరుపతి దేవస్థానముల "శ్వేత" సంస్థ సంచాలకులు, కార్యవ్యగ్రతతో గూడిన ఉత్సాహసమన్వితులు శ్రీ "భూమన్" గారి సంపాదకత్వంలో ఈ స్వరసహిత 'సంకీర్తన

రవళి' ప్రచురితం కావడం ముదావహం. గాయనీ గాయకులకూ, ఆసక్తిగల పాఠకులకూ, అందరికీ ఈ అపూర్వ ప్రచురణ మార్గదర్శకం కాగలదని మా ఆశంస, ఆకాంక్ష.

తిరుపతి
8-8-2007

కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

మనవి

సంగీతం, సాహిత్యం - అనే కళలు రెండూ కవలల్లాంటివి. ఆనంద లబ్ధితోపాటు, ఆత్మోన్నతిని అందుకోవటానికి ఈ ఉభయకళలు ఉత్తమ సాధనాలని మన పూర్వులు ఏనాడో గుర్తించారు, తదనుగుణంగా వాటిని సర్వులకు శ్రేయోదాయకంగా వినియోగించారు.

అలాంటి మహాత్ముల్లో తిరుపతి వేంకటరమణుని యెడ భక్తి ప్రపత్తులనే ఊతగా చేసుకొని, ఇహ, పరాలను పండించుకొని, తాము తరించి, తదితరులను తరింపజేసిన, తరింపజేస్తూ వున్న మహాకవుల్లో తాళ్ళపాక అన్నమాచార్యుల తరువాత లెక్కింపదగిన తొలి తెలుగు మహాకవయిత్రి తరిగొండ వెంగమాంబ.

వెంగమాంబ యక్షగానాల్లో మధుర భక్తిరసభరితాలైన పాతిక సంకీర్తనల స్వరసహిత ప్రచురణ ఈ "సంకీర్తనరవళి". తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్టు ప్రధాన గాయకుడు 'సంగీత కళానిధి' శ్రీగుంటి నాగేశ్వర నాయుడుగారు ఈ పాటలను ఎంపిక చేయడంలోనూ వాటిని స్వరాలను సమకూర్చటంలోనూ చూపిన, శ్రద్ధ, ఆసక్తి అభినందనీయం. ఈ తి.తి.దే. "శ్వేత" సంస్థ ప్రచురణ గాయనీ, గాయకులకు, సంగీత ప్రియులకు ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాను.

భారతీయ సంస్కృతీ వికాసానికీ, ఆర్షధర్మ ప్రబోధానికీ పట్టుకొమ్మలైన ఇలాంటి ధార్మిక కార్యక్రమాలన్నింటినీ తమదైన భవ్యోత్సాహంతో తి.తి. దేవస్థాన సంస్థలను ముందుకు నడిపిస్తూ వున్న పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డిగారికి, పరిపాలనాదక్షులు సాంస్కృతిక సేనాని మా ప్రియతమ కార్యనిర్వహణాధికారి శ్రీ కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్., గారికి నా ధన్యవాదాలు.

భూమన్
సంచాలకులు
శ్రీ వేం.కేం.గ్రం., పరి. కేం.,
మరియు
డిజిటల్ లైబ్రరీ, తి.తి.దే. "శ్వేత", తిరుపతి

కృతజ్ఞతలు

వేంకటాద్రి సమంస్థానం బ్రహ్మాండే నాస్తి కించన!
వేంకటేశ సమోదేవో న భూతో న భవిష్యతి!!

ఈ బ్రహ్మాండంలో వేంకటేశ్వర స్వామిని మించిన వేలుపు లేడు, ఇలాంటి క్షేత్రం ఎక్కడా కనరాదు. సాక్షాత్తు కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలక్షేత్రంలోని శ్రీనివాసుని కవులు, గాయకులు, రాజులు, రారాజులు ఎందరో, మరెందరో స్వామిని అర్చించి, ఆరాధించి, స్వామి కృపకు పాత్రులైనారు. అందులో అగ్రగామియైన శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రథముడు. తర్వాత మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అనన్యభక్తి సంపత్తితో ఆ వేంకటేశ్వరుని తన సంకీర్తనలతో అర్చించి, తరించిన భక్త కవయిత్రిగా పరమయోగినిగా పేరుగాంచారు.

మాతృశ్రీ తరిగొండవెంగమాంబ సంకీర్తనలను ప్రథమంగా స్వర పరచుకొనే భాగ్యాన్ని నాకనుగ్రహించిన ఆ శ్రీనివాసునికి కోటి దండప్రణామాలు. ఈ వాఙ్మయ పరిష్కరణ ప్రాజెక్టుకు ముఖ్యులు, కళాహృదయులు, గౌరవనీయులు తిరుమల తిరుపతి దేవస్థానము పాలకమండలి అధ్యక్ష వర్యులు శ్రీ **భూమన కరుణాకర** రెడ్డి గారికి నా హార్దిక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కళాబంధువు, కవితాహృదయులు, గౌరవనీయులు శ్రీ కె.వి. **రమణాచారి**, ఐ.ఎ.ఎస్., తి.తి.దేవస్థానం కార్యనిర్వహణాధికారి వర్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వాఙ్మయ పరిష్కరణ ప్రాజెక్టును దినదిన ప్రవర్ధమానంగా, ఉద్యమస్ఫూర్తితో ముందుకు నడిపిస్తున్న నా గురువర్యులు ప్రోత్సాహకులు, గౌరవనీయులు తి.తి.దే. శ్వేత సంచాలకులు శ్రీ **సుబ్రమణ్యం** రెడ్డి **"భూమన్"** గారికి నా కృతజ్ఞతాభివందనాలు.

మాన్యులు గౌవరనీయులు, తిరుమల సంయుక్త కార్యనిర్వహణాధికారి **శ్రీ జి. బలరామయ్య,** ఐ.ఎ.ఎస్. వీరు లోగడ ఎంతో సహృదయంతో అలమేలుమంగా పదసన్నిధి, అన్నమయ్య కీర్తనలను, దగ్గరుండి నన్ను ఎంతగానో ప్రోత్సహించి చక్కటి సంకీర్తనలను నాతో మరియూ నాకుమార్తెతోను పాడించారు. వీరికి నా హార్థిక ధన్యవాదాలు.

ఈ స్వర సంపుటికి సాహిత్యపరంగా కావలసిన సందేశాలను, సందేహాలను ఎంతో ఓపికతో నాకు తెలియజెప్పిన మాన్యులు, గౌరవనీయులు **ఆచార్య కె.జె. కృష్ణమూర్తి** గారికి కృతజ్ఞతాభివందనములు.

తి.తి.దే. పౌరసంబంధాధికారి వర్యులు కళాహృదయులు, శ్రీ కె. **రామ్‌పుల్లారెడ్డి**గారికి ధన్యవాదాలు.

"శ్వేత" సంస్థ కో-ఆర్డినేటర్స్ సోదరులు, డా॥ఎన్.ఎస్. బాలాజీ రావుగారికి, శ్రీ జి. సురేశ్ గారికి కృతజ్ఞతలు. ఈ పుస్తకమును ముచ్చటగా ముద్రించటానికి తోడ్పడిన ప్రెస్ మేనేజరుగారు శ్రీ వి. **సాంబశివ రావుగారికి,** శ్రీ ప్రభాకర్ గారికి, సోదరుడు శ్రీ జె. **భాస్కర్** గారికి నా కృతజ్ఞతలు ధన్యవాదాలు.

ఈ సంకీర్తనలను ఇప్పటికే చాలా మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంతో చక్కగా గానం చేస్తూ వున్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తన రవళి ప్రథమ స్వర సంపుటి సంగీతజ్ఞులకు చక్కగా దోహదపడగలదని భావిస్తూన్నాను. మాతృశ్రీ వెంగమాంబ పాదపద్మాలకు నా ప్రణామాంజలి తెలుపుతున్నాను.

మీ

జి. నాగేశ్వరనాయుడు

సంకీర్తనల పట్టిక

1. గణనాయక స్తుతి

(జలక్రీడా విలాసము)

గణనాయకా! శరణు - గణనాయకా! - శరణు
గణనాయకా! శరణు - గణనాయకా!

శ్రీశివ వరపుత్ర! చిరతర ఘనచిత్ర
కాశ! మమ్మేలు! శ్రీ - గణనాయకా!

భవరోగ సంహార! భక్త చిత్తవిహార!
కవిజన మందార! గణనాయకా!

మునిజనపాలన! మూషిక వాహన!
ఘనసుగుణసంతాన! గణ నాయకా!

నీరధి గంభీర! నిగమగోచర! విశ్వ
కారణ విగ్రహ! గణనాయకా!

తలగక విఘ్నకా - రుల ద్రుంచి, బ్రహ్మస
త్కళలో నన్నుంచుశ్రీ - గణనాయకా!

ఆరూఢి దరిగొండ - హరికి సోదరియైన
గౌరికుమార! శ్రీ - గణనాయకా!

* * *

ఆదితాళం: రాగం: హంసధ్వని ఆ: సరిగపనిస

ఆ: సనిపగరిస

పల్లవి

గ గా గా , పా రీ , స సా సా । ని̣ నీ̣ రీ , రీ । గా , ప పా పా ॥
గ ణ నా . య కా . శ ర ణు గ ణ నా . య కా . శ ర ణు

గ పా రీ , గా పా , ని గా పా । గ పా పా , గ̇ రి̇ । సా̇ , ని ప గ రి స ॥
గ ణ నా . య కా . శ ర ణు గ ణ నా . య . కా . . . . . .

చరణం - 1

; గ పా ప పా గ పా పా , పా । ; గ పా ని పా । గ పా రీ , రీ ॥
. శ్రీ . శి వ వ ర పు . త్ర . చి ర త ర ఘ న చి . త్స్వ

స రీ గా , గా పా , ప పా ; । స రీ గా , గా । పా ; ; ; ॥
కా . శా - మ మ్మే . లు శ్రీ . గ ణ నా . య కా . . .

; ని సా̇ నీ ప సా̇ ని రీ , సా̇ । ; నీ స̇ నీ ప । , పా ని స̇ గ రీ ॥
. భ వ రో గ సం . హా . ర . భ క్త చి త్త . వి హా . . ర

; ని రీ గ రీ సా , ని పా పా । గ ప గ పా , రీ । సా , ని ప గ రి స ॥
. క వి జ న మం . . దా ర గ ణ . నా . య కా . . . . (గణనాయకా)

చరణం - 2

, గ పా ప పా పా ; పా పా । ; గ పా ని పా । ప గ ని ప గా రీ ॥
. ము ని జ న పా . ల న . మూ . షి క వా . . . హ న

గ పా ని పా పా గ పా రీ , రీ । స రీ గా , గా । పా ; ; ; ॥
ఘ న సు గు ణ సం . తా . న గ ణ నా . య కా . . .

; సా ; ని ప సా , సా , సా । ; ని సా ని పా । స నీ రీ , రీ ॥
. నీ . ర ధి గం . భీ . ర . ని గ మ గో చ ర వి . శ్వ

; ని రీ గ రీ స ని పా గా పా । గ పా పా , రీ । సా , ని ప గ రి స ॥
. కా . ర ణ వి . . గ్ర హ గ ణ నా . య కా . . . .
(గణనాయకా)

చరణం - 3

, గ పా ప పా గా , ప పా ; । గ పా పా ని పా । గా , ప రీ ; ॥
. త ల గ క వి . ఘ్న కా . రు ల ద్రుం . చి బ్ర . హ్మ స .

స రీ గా , గా పా , ప పా గా । స రీ గా , గా । పా ; ; ; ॥
త్క ళ లో . న న్నుం . చు శ్రీ . గ ణ నా . య కా . . .

; స̇ సా̇ ని పా స సా̇ సా̇ , సా̇ । ; ని సా̇ ని పా । స̇ నీ రీ̇ , రీ̇ ॥
. ఆ . రూ ఢి త రి గొం . డ . హ రి కి సో ద రి యై . న

; ని రి̇ గ̇ రి̇ సా̇ ని ప గ పా । గ పా పా̇ , రీ̇ । సా̇ , ని ప గ రి స ॥
. గౌ . రి కు మా . ర . శ్రీ గ ణ నా . య కా . . . . .

(గణనాయకా)

చిట్ట స్వరం

గా , గ ప గ రి న రీ , రి గ రి స ని̣ । పా̣ , ని̣ గ రి స ని̣ । పా̣ ని̣ సా రి సా ॥

గా , గ ప గ పా పా , ప ని ప నీ । రీ̇ , గ̇ రి̇ గ̇ స̇ రి̇ । ని సా̇ ప ని సా̇ , ॥

గ రి̇ గ̇ స̇ గ̇ రి̇ స̇ ని రి̇ స̇ రి̇ ని రి̇ స̇ ని ప । గ̇ రి̇ స̇ ని ప - రి̇ స̇ ని ప గ -

స̇ ని ప గ రీ ॥

(గణనాయకా)

౨. ధవళము

జయజయ నిగమాంత సారా!
జయజయ కనకాద్రి ధీరా !

జయజయ జలధి గంభీరా!
జయజయ భక్త మందారా!

జయజయ దానవభీమా!
జయజయ సుగుణాభిరామా!

జయజయ పరిపూర్ణ కామా!
జయజయ దైవలలామా!

జయజయ జలదసంకాశా!
జయజయ వరచిదాకాశా!

జయజయ శేషాచలేశా!
జయజయ తరిగొండాధీశా! (జయజయ)

* * *

ఆదితాళం: జయజయనిగమాంత సారా ఆ: సగమదనిస

రాగం: హిందోళం అ: సనిదమగస

పల్లవి

1. ; మ సా ని సా ద మా గ సా గా । మా ; మా ; । ; ; ; ; ॥
. జ య జ య ని గ మాం . త సా . రా . . . . .

2. ; మ సా ని సా ద మా గ సా గా । మా ; మా ; । ; ; గ మ సా ॥
. జ య జ య ని గ మాం . త సా . రా . . . . . .

; స గా మ దా ద దా ని దా నీ । నీ సా సా , ని । ద ని స ని ద మ గ స ॥
. జ య జ య క న కా . ద్రి ధీ . రా . . . .

అనుపల్లవి

; ని సా స సా ; ని సా ని దా । స ని ద ని సా , ని । సా , ని ద ని దా ॥
. జ య జ య . జ ల ధి గం భీ . . . రా . . . .

; ద నీ ని నీ ; ద నీ ని మా । మ ని ద స ని గ స ని । దా ; స ని ద మ ॥
. జ య జ య . భ క్త మం . దా . . . . రా . . . . .

(జయజయ)

చరణం - 1

; మ దా ద దా ; మ దా ద దా । గ మ ద ని నఁ గఁ సఁ ని । దా ; ; ; ॥
. జ య జ య . దా . న వ భీ . . . . మా . . .

; గ మా ద నీ సఁ సాఁ ని దా నీ । సాఁ ; సాఁ ; । ; ; ; ; ॥
. జ య జ య సు గు ణా . భి రా . మా . . . . .

; సఁ మఁా గఁ మఁా సఁ గా నీ , నీ । గ ద మ ని ని గఁ సఁ ని । దా ; ; ; ॥
. జ య జ య ప రి పూ . ర్ణ కా . . . . మా . . .

; గ మా ద నీ సాఁ గఁ సఁ ని ద నీ । సాఁ ; సాఁ , ని । ద ని సఁ ని ద మ గ స ॥
. జ య జ య దై . . వ . ల లా . మా . . . .

(జయజయ)

చరణం - 2

; మ దా ద దా ; మ దా ద దా । గ మ ద ని నఁ గ సఁ ని । దా ; ; ; ॥
. జ య జ య . జ ల ద సం కా . . . . శా . . .

; గ మా ద నీ ; స సా ని దా నీ । సా ; సా ; । ; ; ; ; ॥

. జ య జ య . వ ర చి దా . కా . శా . . . . .

; స మా గ మా స గా నీ , ని ద । గ ద మ ని ని గ స ని । దా ; ; ; ॥

. జ య జ య శే . షా . చ . లే . . . . శా . . .

; గ మా ద నీ స సా నీ దా నీ । సా ; సా , ని । ద ని స ని ద మ గ స ॥

. జ య జ య త రి గొం . డా ధీ . శా . . . .

(జయజయ)

౩. నలుగు పాట

శ్రీమదనగోపాల! - శృంగారరసలీల!
హేమభాస్వర చేల! - ఇందిరాలోలా!

వనద సన్నిభ గాత్ర! వసుదేవ వరపుత్ర!
ఘన సత్యచారిత్ర! కర కంఠమిత్రా!

గురుశేషాద్రిని వేశ! ఘోరారిమదనాశ!
తరుణేందు సంకాశ! తరిగొండాధీశా!

* * *

ఆదితాళం: శ్రీమదన గోపాల ఆ: సరిమపనిస
రాగం: కాఫీ అ: సనిపమగమనిపగరిస

పల్లవి

గో , మ నీ పా గ రీ స నీ సా । ; , రీ మా మ । ప పా నీ మ పా ॥
శ్రీ . మ ద న గో . పా . ల . . శృం గా ర ర స లీ . ల

; , మ రి మ ప ని ని ని నీ , నీ । ; , ప గ రి సా । స ని ద ని ప మ గ రి ; ॥
. . హే మ భా . స్వ ర చే . . ల . . ఇం ది రా . లో . . . లా . . . .

చరణం - 1

; , మ ని ప గ రి రి మా పా , పా । ; , రి మ ప ని ని । ని సా సా , సా ॥
. . వ న ద సం . ని భ గా . త్రా . . వ సు దే . వ వ ర పు . త్ర

; , గ రీ సా స ని ద ని ప మా పా । గ మా మ నీ పా । గా , రి సా ; ॥
. . ఘ న స త్య చా . . రి . త్రా క ర కం . ర మి . త్రా . .

(శ్రీమదన)

చిట్ట స్వరం

మ గ రి సా - ని సా ఫ ని స రీ - గ రీ । మ రి మ పా ని మ ప । రి మ ప ని సా ; ॥

గ రి గ స రి ని సా రి మ రి మ ప ని స రి । మ గ రి సా - ని ద మ పా - మ గ రి సా , ॥

(శ్రీమదన)

చరణం - 2

; , ని ప గా రి రీ మ మ పా పా । ; రి మా పా ని । ని సా సా , సా ॥
. . గు రు శే . షా ద్రి ని వే శా . ఘో . రా రి మ ద నా . శ

; గ రీ సా స ని దా ని మా పా । గ మా మ నీ పా । గా , రి స ని సా ॥
. త రు ణేం దు సం . . కా శ త రి గొం . డా ధీ . శా . . .

(శ్రీమదన)

4. వచ్చెను కృష్ణుడు వగమీరగా

వచ్చెను కృష్ణుడు - వగమీరగా
హెచ్చనీ కామిను - లెదురుగాజనగా
వచ్చెను కృష్ణుడు వగమీరగా

ఘనతరముగ జిఱు - గజ్జెలు - మువ్వలు
అనువుగ మొఱసెడి - అందెలునూ
మొనసి పదములను - మ్రోయ నటింపుచు
ననబోణుల గని - నవ్వుచునూ

పరిశోభితముగ - బంగరుశాలువ
సరవిని చుంగులు - జాఱఁగనూ
ఉరమున సరిపెణ - లొరయగ బదకము
లరుదుగ నిగ నిగ - మెఱయుగనూ

అలరిన శిఖిపిం - ఛావృతమకుటము
ధళధళశిరమున - వెలుగగనూ
తలకొని పువ్వులదండలు కదలగ
కులుకుచు శ్రీతరి - గొండకునూ.

* * *

ఆదితాళం:

ఆ: సరిగపదస

రాగం: మోహన

అ: సదపగరిస

పల్లవి

; , గా ప దా ; , దా ప గా । రి గా సా , రీ । గా ; ; ; ॥
. . వ చ్చె ను . . కృ ష్ణు డు వ గ మీ . ర గా . . .

; , గా ప దా ; ద సా స సా । ; ద సా ద పా । గ ప ద స ద ప గ రి ॥
. . హె చ్చు నీ . కా . మి ను . లె దు రు గ జ . న క . గా . .

సా

(వచ్చెనూ)

చరణం - 1

; గ పా ప పా పా పా పా పా । ; గా , ద పా । ప గ ద ప గా రీ ॥
. ఘ న త ర ము గ చి ఱు . గ . జ్జె లు ము . . . వ్వ లు

; గ పా ద పా ప గ ద ప గ రి సా । ; స రీ గ గా । పా ; ; ; ॥
. అ ను వు గ మొ . అ . సె . డి . అం . దె లు నూ . . .

; ప గ పా - దా సా సా సా సా । ; ద సా స సా । సా ; రి స దా ॥
. మొ న సి - ప ద ము ల ను . మ్రో . య న టిం . పు . చు

; ద సా రీ , స ద రి స ద ప దా । ; ద సా ద పా । గ ప ద స ద ప గ రి ॥
. న న బో . ణు . ల . గ . ని . న . వ్వు చు నూ . . . .

సా (వచ్చెనూ)

చరణం - 2

; గ ప పా ; పా పా పా పా । ; ద పా గ గా । పా ; పా పా ॥
. ప రి శో . భి త ము గ . బం . గ రు శా . లు వ

; గ పా ద పా ప గ ద ప గ రి సా । ; స రీ గ గా । పా ; ; ; ॥
. స ర వి ని చుం . . గు . . లు . జా . ర గ నూ . . .

; ప గా ప దా దా సా సా సా । ; ద సా స సా । సా సా రీ దా ॥
. వు ర ము న స రి పె ణ . లొ ర య గ ప త క ము

; ద సా రి సా స ద రి స ద ప దా । ; ద సా ద పా । గ ప ద స ద ప గ రి ॥
. అ రు దు గ ని . గ , ని . గ . మె ఱ య గ నూ . . . .

సా (వచ్చెనూ)

చరణం - 3

; గ పా ప పా పా పా పా ; । గ పా ద పా । ప గ ద ప గా రీ ॥
. అ ల రి న శి ఖి పిం . ఛా . వృ త మ . కు . ట ము

; గ పా ద పా ప గ ద ప గ రి సా । ; స రీ గ గా । పా ; ; ; ॥
. ధ ళ ధ ళ శి . ర . ము . న . వె లు గ గ నూ . . .

; ప గా ప దా సా ; సా సా । ; ద సా స సా । స ద రి స ద ప దా ॥
. త ల కొ ని పూ . వ్వు లు . దం . డ లు క ద . ల . గా

; ద సా రి సా స ద రి స ద ప దా । ; ద సా ద పా । గ ప ద స ద ప గ రి ॥
. కు లు కు చు శ్రీ . . . త . రి . కొం . డ కు నూ . . . .

సా

(వచ్చెనూ)

5. శ్రీ రుక్మిణీ లోల

శ్రీ రుక్మిణీ లోల! - శృంగార సుఖలీల!
కారుణ్యరసమూల! - కనకరుచి చేలా!
సూరిజననుతశీల! - సురుచిరగుణజాల!
ఘోరదనుజవిపాల! - గోపాలబాలా!

పరిపూర్ణ విజ్ఞాన! - భావ దివ్యధ్యాన!
పరవశాత్మాధీన! భక్తసంతానా!
సురమునీంద్రనిధాన! శోభితాహిశయాన!
పరమాంబరస్థాన - బ్రహ్మాభిధానా!

వరద! తరిగొండపుర - వాస! శేషగిరీశ!
వరనీల సంకాశ! - వనధిజాధీశా!
సరసాత్మ! జగదీశ! సాధుహృదయనివేశ!
ద్విరదరిపుమదనాశ! దేవదేవేశా!

* * *

ఖండచాపు

శ్రీరుక్మిణీ లోల

రాగం: అభేరి

ఆ: సగమపనిస

అ: సనిదపమగరిస

పల్లవి

ప మ మ ని ప గా రీ స ॥ నీ̣ స గ రి స స సా స ॥
శ్రీ . రు . క్మి ణీ లో ల శృం . గా ర సు ఖ లీ ల

నీ̣ స మ మ మ మ ప మ గా మ ॥ మ గ మ ప ని ని ద పా ప ॥
కా రు ణ్య . ర స మూ . . ల క న క రు చి చే . . లా

ఉ. పల్లవి

గా మ ప ని ని స̇ సా̇ స̇ ॥ ప ప ని స̇ గ̇ గ̇ రి̇ ని రీ̇ స̇ ॥
సూ రి జ న ను త శీ ల సు రు చి ర . గు ణ జా ల

పా ని స̇ రి̇ ని స̇ ని ద పా పా ॥ గ మ గ మ పా మా గా రి సా ॥
ఘో ర ద ను జ వి ఫా . . ల గో . పా . . ల బా లా

చరణం - 1

ప ప పా ప మ ప గా మ ॥ , గా మా ప ని ని ద దా పా ప ॥
ప రి పూ ర్ణ వి . జ్ఞా న . భా వ ది . . . వ్య ధ్యా న

గ గ మ మ ప నీ నీ ని ద స ని ద ప ॥ మ గ మ ప ని సా ని సా ॥
వ ర వ శా . . త్మా ధీ . . . . న భ . క్త సం . తా . నా

స గ గ గా స రి స ని దా దా ॥ ; ప ని రి సా ని ద ప మ గా , ॥
సు ర ము నీ ౹ద్ర ని ధా . . న . శో . భి తా హి శ య . న .

; గ రి నీ స సా ప మ ప మ గా ॥ గ మ ప ని సా ని ద పా ప మ గ రి సా ॥
. ప ర మాం . బ ర స్థా . . న ౹బ . హ్మా . . భి . ధా నా . . . .

(శ్రీ రుక్మిణీ)

చరణం - 2

; మ ప ప మ ప మ ప గ మ మ ॥ ; మ గా మ ప ని సా స ని ని ద పా పా ,॥
. వ ర ద త రి గొం . డ పు ర . వా . స శే . . ష గి రీ . . శ

; గ మ ప ని ని ప ని ని ద స ని ద ప ॥ , మ గ మ ప ని స ని సా , ॥
. వ ర నీ . ల సం . కా . . . . శ . వ న ధి జా . ధీ . శా .

; ప గ గా గ స గ రి స నీ దా ॥ దా ద ద ద నీ ద ప మ గా గా ॥
. స ర సా త్మ జ గ దీ . . శ సా ధు హృ ద య ని వే . . శ

; గ గ రి ని స స గ మా మ ॥ గా మ ప ని సా ని ద ప మ గ రి సా ॥
. ద్వి ర ద రి పు మ ద నా శ దే వ దే . . వే . . శా . . .

(శ్రీ రుక్మిణీ)

౬. మంగళ హారతి

మాధవాయ జయ - మంగళమ్

విధినుత చరణాయ - వేదోద్ధరణాయ
మధుదైత్య హరణాయ - మంగళమ్ ॥శ్రీ మాధవాయ ॥ 1

బుధజన మిత్రాయ - భూమి కళత్రాయ
మధుర భాషణాయ - మంగళమ్ ॥శ్రీ మాధవాయ ॥ 2

మందరోద్ధరణాయ - మంగళమ్, విమల
కుందాళి రదనాయ - గురుతర తరిగొండ
మందిరాయ శుభ - మంగళమ్ ॥శ్రీ మాధవాయ ॥ 3

* * *

ఆదితాళం: తిశ్రగతి

మాధవాయజయమంగళం
రాగం: మధ్యమావతి

ఆ: సరిమపనిస
అ: సనిపమరిస

పల్లవి

రీ మ ప నీ ప మ రీ ; , మ రి । స ని స రీ , । ; ; మ రి ॥
మా ధ వా . యా . . . . జ య మం . గ ళం . . . శ్రీ -

రీ మ ప నీ ప మ రీ ; , రి మ । రీ స సా , । ; ; ; ॥
మా . ధ వా యా . . . . జ య మం గ ళం . . . .

చరణం - 1

రి మ మ మ మ మ ప ని పా , మ రీ , । రి మ ప ని ని ని । స ని రి స , నీ పా ॥
వి ధి ను త చ ర ణా . . . . యా . వే . దో . ద్ధ ర ణా . . . . యా .

ప ప రీ , రి రి రి స ని పా మ ప । ప స ని సా , । స స రి ని పా ॥
మ ధు దై . త్య హ ర ణా . . . య మం . గ ళం . . . . . .

రి మ ప స ని స ని ప మ రి రి మ । రీ స సా , । ; ; ; ॥
మ ధు దై . త్య . హ ర ణా . . య మం గ ళం . . . .

(మాధవాయ)

చరణం - 2

మ ప ప ప పా ప ని మ పా , । రీ మ ప నీ । స ని స పా , ॥
బు ద జ న మి త్రా . . యా . భూ మి క ళ త్రా . . యా .

ప మ ప ప రి రి రీ నీ మ ప । ప స ని సా , । స స రి ని పా ॥
మ ధు ర భా . ష ణా యా జ య మం . గ ళం . . . . . .

మ రి మ ప ని స ని ప మ రి రి మ । రీ స సా , । ; ; ; ॥
మ ధు ర భా . ష ణా . యా . జ య మం గ ళం . . . . (మాధవాయ)

చరణం - 3

మ ప ప పా , ని ప మ రి మా । మ ప మ పా , । ; , మ రి మ ॥
మం . ద రో . ద్ధ ర ణా . య మం . గ ళం . . . వి మ ల

ప ని నీ , ని స ని ప మా ప । ప స ని సో , । ; ప ని మ ప ॥
కుం . దా . ళి ర ద నా . య మం . గ ళం . . గు రు త ర

ప ప రీ , స స ని స ని ప మ । రి మ పా స ని । ప మ రి ని సా ॥
త రి గొం . డ మం . ది రా . య శు భ మం . గ ళం . . . .
(మాధవాయ)

7. లాలి ముద్దుల బాల!

లాలి ముద్దుల బాల! - లాలి గోపాలా!
లాలి కాంచన చేల! - లలిత గుణజాలా! ॥ లాలీ ॥ 1

ప్రవిమలాచార! యా - దవ కులోద్ధారా!
కవిబృంద మందార! - కలికలుషదూరా! ॥ లాలీ ॥ 2

నంద నందన! సదా - నంద! గోవిందా!
సౌందర్య వదనార - వింద! ముకుందా! ॥ లాలీ ॥ 3

వర చిన్మయాకార! - వనధి గంభీరా!
నిరుపమగుణ హార! - నిగమ సంచారా! ॥ లాలీ ॥ 4

శైలజస్తుత నామ! - సంపూర్ణ కామా!
నీలమేఘ శ్యామ! - నిర్జర లలామా! ॥ లాలీ ॥ 5

తరిగొండపుర వాస! - తారక విలాసా!
చిరరమ్య దరహాస! - శ్రీ శ్రీనివాసా! ॥ లాలీ ॥ 6

* * *

ఖండచాపు

లాలిముద్దుల బాల
రాగం: శ్రీరాగం (మ.శృతి)

ఆ: సరిమపనిస
అ: సనిపమరిగరిస

పల్లవి

సా రి గ రి రి స సా స ॥ నీ̣ స రి స స ని̣ పా̣ , ॥
లా లి ము . ద్దు ల బా ల లా లి గో . పా లా . .

ప̣ ని̣ ని̣ ని̣ స స స స ని̣ స ॥ రి రి రి గ రి సా సా , ॥
లా . లి కాం . చ న చే . ల ల లి త గు ణ జా లా .

స ని̣ స స రీ ; ; , ॥ రి గ రి సా ; ; , ॥
లా . లి జో . . . . లా . లి జో . . . (2 times)

చరణం - 1

రి రి రి గ రి రి స స - స రి ॥ ని̣ ని̣ ని̣ నీ̣ స గ రీ , ॥
ప్ర వి మ లా . చా . ర . యా . ద వ కు లో ద్ధా . రా .

ని̣ ప̣ ప̣ ని̣ ని̣ ని̣ స స ని̣ స ॥ రి రి రి గ రి సా సా , ॥
క వి బృం . ద మం . దా . ర క లి క లు ష దూ రా .

స ని̣ స స రీ ; ; , ॥ రి గ రి సా ; ; , ॥
లా . లి జో . . . . లా . లి జో . . . (2 times)

చరణం - 2

రీ రి గ రి రి స స సా ॥ నీ̣ స రి స ని̣ స పా̣ , ॥
నం ద నం . ద న స దా నం ద గో . విం దా . .

ని̣ ప̣ ప̣ ని̣ ని̣ ని̣ స స ని̣ స ॥ రీ రి గ రి సా సా , ॥
సౌం . ద . ర్య వ ద నా . ర విం ద ము కుం . దా .

స ని̣ స రీ ; ; , ॥ రి గ రి సా ; ; , ॥
లా లి జో . . . . లా . లి జో . . . (2 times)

చరణం - 3

రి రి రి గ రి రీ సా స ॥ ని̣ ని̣ స రి స ని స పా , ॥
వ ర చి . న్మ యా కా ర వ న ధి గం . భీ . రా .

ని̣ ప̣ ని̣ సా స స రి స నీ నీ ॥ రి రి రి గ రి సా సా , ॥
ని రు ప మ గు ణ హా . . ర ని గ మ సం . చా రా .

చరణం - 4

రీ రి గ రి రి స సా స ॥ ని ని స రి స ని స పా , ॥
శై ల జ . స్తు త నా మ సం . పూ . ర్ణ కా . మ .

ని.ని ప ప ప ని ని స స ని స ॥ రీ రి గ రి సా సా , ॥
నీ . ల మే . ఘ . శ్యా మ . ని ర్జ ర ల లా మా .

-- లాలి జో - - లాలిజో --

చరణం - 5

రి రి రి గ రి రి స సా స ॥ నీ స రి స ని స పా , ॥
త రి గొం . డ పు ర వా స తా ర క వి లా సా . .

ని ప ప ని ని ని స స ని స ॥ రీ రి గ రి సా సా , ॥
చి ర ర . మ్య ద ర హా . స శ్రీ శ్రీ . ని వా సా .

-- లాలి జో - - లాలిజో --

8. దరువు

నాగాభరణ! తే - నమో నమో
భవ! నాగ మృగేంద్ర! తే - నమో నమో ॥ నాగా ॥ పల్లవి ॥

నిగమ పాలనా! - నిత్య! నిరంజన!
అగణిత వైభవ! - అఖిలాత్మా!
జగదీశ్వర! సుర - సన్నుత విగ్రహా!
నగజాధిప! తే - నమో నమో ॥ నాగా ॥ 1

పురహర! భవహర! - భూసుర పాలన!
పరమేశ్వర! భవ! - ఫాలాక్షా!
దరధర వందిత - చరణ సరోరుహా!
నర సంరక్ష! తే - నమో నమో ॥ నాగా ॥ 2

గరళ కంధరా! - గంగాధర! హర!
స్మర సంహర! శ్రీ - మహితాత్మా!
గురువర! శ్రీ తరి - గొండ పురాధిప
నరహరి సఖ! తే - నమో నమో ॥ నాగా ॥ 3

* * *

ఆదితాళం: నాగాభరణతే నమోనమో ఆ: సరిగమపదనిస

రాగం: గౌరీమనోహరి ఆ: సనిదపమగరిస

పల్లవి

1. ; నీ , స రీ నీ నీ దా పా । మ పా గా , మా । పా ; ; ; ॥
. నా . గా . భ ర ణ తే న . మో . న మో . . .

2. ; నీ , స రీ నీ నీ దా పా । మ పా గా , మా । పా ; ప మ గా ॥
. నా . గా . భ ర ణ తే న . మో . న మో . భ . వ

; గా మా పా నీ ; నీ నీ । ని స ని స గా రీ । సా , ని దా ప మ ॥
. నా గ మృ గేం . ద్ర తే న . మో - . న మో . . . . .
పా

చరణం - 1

1. ; ని ని నీ సా ; సా సా ; । ; సా , గ రీ । సా ; నీ నీ ॥
. ని గ మ పా . ల నా . . ని . త్య ని రం . జ న

2. ; ని ని నీ - స ని దా నీ సా ; । ; సా , గ రీ । సా ; నీ నీ ॥
. ని గ మ . పా . . ల నా . . ని . త్య ని రం . జ న

; ని నీ స రీ నీ స ని దా పా । ; ప పా గ మా । పా ; ; ; ॥
. అ గ ణి త వై . . భ వ . అ ఖి లా . త్మా . . .

; ప నీ స రీ గా గా గా గా । ; గ రీ ని సా । రీ ; రీ రీ ॥
. జ గ దీ . శ్వ ర సు ర . స . న్ను త వి . గ్ర హ

; ని నీ స రీ సా నీ దా పా । గ మ ప నీ , స ని । ద ని స ని ద ప గా ॥
. న గ జా . ధి ప తే . న . మో . . న . మో . . . . . .

(నాగాభరణతే)

చరణం - 2

; ని నీ ని నీ స సా స సా ; । ; స గా గ రీ । సా నీ నీ నీ ॥
. పు ర హ ర భ వ హ ర . . భూ . సు ర పా . ల న

; ని నీ స రీ నీ స ని దా పా । ; మ పా గ మా । సా ; ; ; ॥
. ప ర మే . శ్వ . ర భ వ . పా . లా . క్షా . . .

; ప నీ స రీ గా ; గా గా । ; రి రీ ని సా । రీ ; రీ రీ ; ॥
. ద ర ధ ర వం . ది త . చ ర ణ స రో . రు హ .

: ని నీ స రీ సా , ని దా పా । గ మ ప నీ , స ని । ద ని స ని ద ప గా ॥
. న ర సం . ర . క్ష క తే న . మో . . న . మో . . . . . .

(నాగాభరణతే)

చరణం - 3

: ని ని ని సా , ; సా సా ; । ; సా , గ రీ । సా నీ నీ నీ ॥
. గ ర ళ కం . . ధ రా . . గం . గా . ధ ర హ ర

; ని నీ స రీ సా స ని దా పా । ; మ పా గా మ । పా ; ; ; ॥
. స్మ ర సం . హ ర . శ్రీ . . మ హి తా . త్మా . . .

; ప నీ స రీ గా ; గా గా । ; గ రీ ని సా । రీ ; రీ రీ ॥
. గు రు వ ర శ్రీ . త రి . గొం . డ పు రా . ధి ప

; ని నీ స రీ సా , ని దా పా । గ మ ప నీ , స ని । ద ని స ని ద ప గా ॥
. న ర హ రి స . ఖ తే . న . మో . . న . మో . . . . . .

(నాగాభరణతే)

9. తత్త్వ కీర్తన

సర్వం బ్రహ్మమయం - సద్గురురాయా!
సర్వం బ్రహ్మమయం ॥ పల్లవి ॥

సర్వం బ్రహ్మం - సాక్షి రూపం
నిర్మల చిత్తం - నిత్యానందం ॥ సర్వం ॥ అనుపల్లవి ॥

సప్త జలజములు - సరగున దాటితి
గుప్తంబగు ఆ - గుటిలోఁ గలసితి ॥ సర్వం ॥ 1

ముగ్గురి పదమగు - ముక్తినిఁ గాంచితి
త్రిగుణము లణఁచితి - ధీరతఁ గాంచితి ॥ సర్వం ॥ 2

గురుతరముగను త్రి - కూటము గాంచితి
ఎనసి నినుంగని - నేనే నేనైతిని ॥ సర్వం ॥ 3

గొనకొని ఘనతరి - గొండ నృకేసరి
యెలుకలోని యెలు - కే నే నైతిని ॥ సర్వం ॥ 4

* * *

ఆదితాళం:

సర్వం బ్రహ్మమయం
రాగం: చక్రవాకం

ఆ: సరిగమపదనిస
అ: సనిదపమగరిస

పల్లవి

; మ దా ని సా ; ని సా ద నీ । సా ; ; నీ । ద నీ ద ప మా మా ; ॥
. స . ర్వం . . బ్ర . హ్మ మ యం . . స ద్గు రు రా . . య .

; మ పా ని ద మా ; మ గా రి నీ । సా ; ; ; । ; ; ; ; ॥
. స . ర్వం . . . బ్ర . హ్మ మ యం . . . .

అ. పల్లవి

; గ మ మా ; ; గ మ మా ; । ; మ గా సా రి । గా గా మా ; ॥
. స . ర్వం . . బ్ర . హ్మం . . సా . క్షి . భూ . తం .

; మ దా ద దా దా ; ని స దా । ; మ దా ని రీ । సా సా సా ; ॥
. ని . ర్మ ల తే . జం . . . ని . త్యా . నం . దం .

; గ మా రీ , ; ని దా ని రీ । సా ; ; నీ । ద నీ ద ప మా మా ; ॥
. స . ర్వం . . బ్ర . హ్మ మ యం . . స ద్గు రు రా . . యా .

; మ పా <u>ని ద మా</u> ; ; మ గా రి నీ । సా ; ; ; । ; ; ; ; ॥

. స . ర్వం . . . . బ్ర . హ్మ మ యం . . . .

చరణం - 1

; గ మా మ మా మా మా మా మా । ; మ గా రి సా । సా రి గ మా మా ॥

. స . ప్త జ ల జ ము లు . స ర గు న దా . . టి తి

; మ ద దా ; దా దా ని స నీ । ; మ దా ని రీ । రీ సా సా సా ॥

. గు . ప్తం . బ గు ఆ . . . గు టి లో . గ ల సి తి

; స రీ స సా నీ నీ నీ ; । ; , నీ స నీ । ని స నీ దా దా ; ॥

. ము గ్గు రి ప ద మ గు . . . ము క్తి ని గాం . . చి తి .

; స సా స సా రీ రీ రీ రీ । ; స రీ మ గా । రీ , సా సా ॥

. త్రి గు ణ ము ల ణ చి తి . ధీ . ర త గాం . చి తి

; గ మా రీ , ; ని దా ని రీ । సా ; ; నీ । ద నీ ద ప మా మా ; ॥

. స . ర్వం . . బ్ర . హ్మ మ యం . . స ద్గు రు రా . . యా . (సర్వం)

చరణం - 2

; గ మా మ మా మా మా మా - మా । ; మా గా స రి । గా గా మా మా ॥
. గు రు త ర ము గ ను . త్రి . కూ . ట ము గాం . చి తి

; మ ద నీ సా ; సా సా సా । ని సా దా , నీ । రీ ; సా సా ॥
. ఎ న సి ని . న్నూ గ ని నే . నే . నే నై . తి ని

; స రి ని నీ నీ నీ నీ నీ । ; ని సా ని సా । నీ ; దా దా ॥
. గా న కొ ని ఘ న త రి . గొం . డ న్ను కే . స రి

; స సా స రీ ; రీ , రీ రీ । సా రీ మా గా । రీ ; సా సా ॥
. ఎ ఱు క లో . ని . యె ఱు కే . నే . నై . తి ని

(సర్వం).

మొదటి చరణం ఎత్తుగడ పల్లవివలె యీ చరణం ముగింపు పల్లవి పాడుకొనవలెను.

10. తత్త్వకీర్తన

జీవా! నీవు నినుఁ గానలేవా? - నిన్ను ॥ పల్లవి ॥

భావించి చూచితే - బ్రహ్మమే కావా? ॥ జీవా! ॥ అనుపల్లవి ॥

పరఁగ దేహము మేడి - పండు, లోన
తఱచుగ పురుగులు - తొలిచెడు పండు
తెఱచాటు మాంసపు - దిండు, దీని
తెఱఁగెల్ల చక్కఁగాఁ - దెలిసితే బండు ॥ జీవా! ॥ 1

మునుకొని తొమ్మిది తూట్లు
ఈ, తనువు కారణమని - తగ నమ్మెదెట్లు?
కనుఁగొని దీనిలో - గుట్లు, చాల
పనిఁబూని వినఁబోతే - బహు సిగ్గుబాట్లు ॥ జీవా! ॥ 2

పరఁగ దేహము మంటి - పాలు, ఈ వికట సం
సారము - విడుచుటే మేలు
సకల భోగము లేఁక - చాలు, శ్రీ
అకలంక తరిగొండ - హరివై మమ్మేలు ॥ జీవా! ॥ 3

* * *

ఖండచాపు | జీవా! నీవు నినుగానలేవా | ఆ: సరిగమపదనిస
రాగం: మాయామాళవగౌళ | అ: సనిదపమగరిస

పల్లవి

సా దా , ; దా ద ॥ ప ద సో ని దా పా , ॥
జీ వా . . నీ వు ని ను గా న లే వా .

; ; , ; పా మ ॥ మ ప ప ద ప ప మ మ మా ॥
. . . . ని న్ను భా . విం . చి చూ . చి తే

గా ప మ గ రీ సా , ॥ సా దా ; , ; ; , ॥
బ్ర హ్మ మే . గా వా . జీ వా . . . . . (జీవా!)

చరణం - 1

ని స ని ద ప ప ప ప ద మ ॥ పా పా , ; పా ప ॥
ప ర గ దే . హ ము మే . డి పం డు . . లో న

ప ప ద నీ ని ని ని ని ద ॥ ని సం సం సో ని రి సో , ॥
త ర చు గా పు రు గు లు . తొ లి చె డు పం . డు .

ని ని నీ ని నీ ని ద ని ॥ సా సా , ; నీ ని ॥
తె ఱ చా టు మాం . స పు దిం డు . . దీ ని

ద ని ని స ని దా ప పా ॥ మ మ ప ద ప మా గ రి స ॥
తె ఱ గె . ల్ల చ క్క గా తె లి సి తే . బం . డు . (జీవా!)

చరణం - 2

ని స ని ద ప పా ద మా ॥ పా పా , పా : . ॥
ము ను కొ ని . తొ మ్మి ది తూ ట్లు . ఈ . .

ప ప ద నీ ని ని ని నీ ॥ ని స స సా ని రి సా , ॥
త ను వు కా ర ణ మ ని త గ న మ్మె దె . ట్లు .

ని ని ని నీ నీ ని ద ని ॥ సా సా , ; నీ ని ॥
క ను గొ ని దీ ని లో . గు ట్లూ . . చా ల

ద ని ని స ని ద ప పా ప ॥ మ ప మ ద ప మా గ రి స ॥
ప ని బూ . ని వి న బో తే బ హు సి . గ్గు బా . ట్లు . (జీవా!)

చరణం - 3

ని స ని ద ప ద ప ప ద మ ॥ పా పా , పా ప ప ప ॥
ప ర గ దే . హ ము మ . ట్టి పా లు . ఈ వి క ట

ప ద నీ ని ని ని ని ద ని ॥ స రీ సా ; ; ; ॥
సం . సా ర ము డు చు టే . మే . లు . . .

ని ని ని నీ ని ని ని ద ని ॥ సా సా , ; నీ ని ॥
స క ల భో గ ము లిం . క చా లు . . శ్రీ .

ద ని ని స ని ద ప పా ప ॥ మ ప ప ద ప మా గ రి స ॥
అ క లం . క త రి గొం డ హ రి వై . . మ . మ్మే లు

(జీవా!)

11. దరువు

జో జో జో జో కృష్ణా! జో జో జో కృష్ణా! ॥ పల్లవి ॥

నీకు, వాజగాదు పోరుబెట్ట - వద్దు కృష్ణా! ॥జో జో॥ ఉప పల్లవి ॥

చెలఁగుచు మా మోములు జూ - చేవు కృష్ణా!
నీవు, మొలక నవ్వులు నవ్వేవు - ముద్దు కృష్ణా! ॥ జో జో ॥ 1

వూచితే హాయిగా నూగు - చుండి కృష్ణా!
మే, మూచకుంటె వూకొట్టేవ? - వోరి! కృష్ణా! ॥ జో జో ॥ 2

తరిగొండ నారసింహుఁడు - దయను కృష్ణా!
నీకు, చిరతరాయు వియ్యవలె! - చిన్ని కృష్ణా! ॥ జో జో ॥ 3

* * *

ఆదితాళం: తిశ్రగతి
(మధ్యమశృతి)

జో జో జో కృష్ణా
రాగం: బృందావని

ఆ: సరిమపనీ^{2}స
అ: సనీపమరిస

పల్లవి

ని స సా సా ని స రీ ; । రి ప మ మ ప రి । రీ స స ని స ॥
జో . జో జో కృ . ష్ణా . జో . . జో . . కృ ష్ణా నీ . కు

స రి రి రీ రి రీ మ రి స రి । మ ప మ రీ ని । సా ; ; ॥
వా . జ గా దు పో రు బె . ట్ట వ . ద్దు కృ . ష్ణా . .

స నీ^{2} రి నీ^{1} , ; ; ; । మ ప ని సా , । ; ; ; ॥
జో . . జో . . . . జో . . జో . . . .

చరణం - 1

మ ప మ రి స రి నీ స రీ , । మ ప మ రి స రి । నీ^{2} స రి స నీ^{1} నీ^{1} ॥
చె ల గు చు మూ . మో ము లు చూ . . చే . వు కృ . ష్ణా - నీ వు

మ మ ప ప నీ^{2} నీ^{2} నీ^{2} స సా రీ । మ ప మ రీ ని । సా ; ; ॥
మొ . ల క న వ్వు లు న వ్వే వు ము . ద్దు కృ . ష్ణా . . (జో జో)

చరణం - 2

మ ప మ రి స రి నీ స రీ , । మ ప మ రి స రి । ని̣² స రి - స ని̣¹ ని̣¹ ॥
వూ . చి తే . . హా యి గా . నూ . గు చుం . డి కృ . ష్ణ . మే . .

మ̤ా ̣ప ని̤ నీ̤ నీ̣ స రి రీ । పా మ రీ ని̤ । సా ; ; ॥
వూ చ కుం టే వూ కొ ట్టే వ వో రి కృ . ష్ణా . . (జో జో)

చరణం - 3

మ ప మ రి స రి ని స రి రి రీ । మ ప మ రీ ని̣ । సా , స ని̣ ని̣ ॥
త రి గొం . . డ నా ర సిం హు డు ద య ను కృ . ష్ణా . నీ కు .

మ̤ా ఫ̤ ఫ̤ నీ̤ ని̤ నీ̤ స స రీ । పా ప మ రీ ని̤ । సా ; ; ॥
చి ర త రా యు వి య్యా వ లె చి . న్ని కృ . ష్ణా . . (జో జో)

12. గురుస్తుతి

శంకరాచార్య గురుని - సన్నుతింపరే! ॥ పల్లవి ॥

నిష్కళంక పరమయోగ - మభ్యసింపరే! ॥ పల్లవి ॥

స్థూల, సూక్ష్మ, కారణముల - మూల మరయరే!
లలిత నీల తోయదమున - నిలిచి మెఱయరే! ॥ శంక ॥ 1

మూఁడు రెండ్లు దాఁటి పైన - మేడఁ జేరరే!
పోఁడిమిగను ముక్తికాంత - పోఁడు మరయరే! ॥ శంక ॥ 2

చక్కఁగా త్రివేణి నడుమ - జలక మాడరే!
చొక్కముగను వెలుఁగుచున్న - చుక్కఁ గాంచరే! ॥ శంక ॥ 3

పన్నుగా శ్రీ తరిగొండ - పతినిఁ గాంచరే!
పరము నెన్ను కొనుచు బ్రహ్మ - పదముఁ జేరరే! ॥ శంక ॥ 4

* * *

ఆదితాళం: తిశ్రగతి

శంకరాచార్యగురుని
రాగం: ఆనందభైరవి

ఆ: సగరిగమపదపస
అ: సనిదపమగరిస

పల్లవి

మ గ మ పా ప పా ప ప ప మ । మ గ మ పా మ । మ ప మా గ రి గా ॥
శం . క రా . చా ర్య గు రు ని స . న్ను తిం ప రే . . . . .

మ గ మ ప ద ప మ ప మ గ రి ని । సా స మ గ రి । సా ; ; ॥
ని . ష్క ళం . క ప ర మ యో . గ మ భ్య సిం . ప రే . .

(శంకరాచార్య)

చరణం - 1

ప ప ప పా మ పా స స స స । సా మ గ రి రి । సా ; ; ॥
స్థూ . ల సూ క్ష్మ కా ర ణ ము ల మూ ల మ ర య రే . .

ప ప ప రీ స సా ని ద ప మ । మ గ మ ప ద ప । మ ప మా గ రి గా ॥
ల లి త నీ ల తో య ద ము న ని లి చి మె ఱ య రే . . . . .

(శంకరాచార్య)

చరణం - 2

పా ప పా మ ప స స సా స । సా మ గా రి । సా ; ; ॥
మూ డు రెం డ్లు దా . టి పై న మే డ జే ర రే . .

పా రి స స స సా ని పా ప । మ గ మ ప ద ప । మ ప మా గ రి గా ॥
పో డి మి గ ను ము క్తి కాం త పో . డు మ ర య రే . . . . .

(శంకరాచార్య)

చరణం - 3

పా ప పా మ పా ని స స స । స స మ గా రి । సా ; ; ॥
చ క్క గా త్రి వే ణి న డు మ జ ల క మా డ రే . .

పా రి స స స స స ని పా మ । మ గ మ ప ద ప । మ ప మా గ రి గా ॥
చొ క్క ము గ ను వె లు గు చు న్న చు . క్క గాం . చ రే . . . . .

(శంకరాచార్య)

చరణం - 4

ప ప ని ప ప మ ప స స స సా । స స మ గా రి । సా ; ; ॥
ప . న్ను గా . శ్రీ త రి గొం . డ ప తి ని గాం చ రే . .

ప ప రి సా స స స ని పా ప । మ గ మ ప ద ప । <u>మ ప మా</u> గ రి గా ॥
ప ర ము నె న్ను కొ ను చు బ్ర హ్మ ప ద ము జే . ర రే . . . . .

(శంకరాచార్య)

13. (శోభాన) దరువు

శోభానే! శోభనమే! ॥ పల్లవి ॥

ప్రాభవయుతునకు - భావజ గురునకు ॥శోభానే!॥ ఉప పల్లవి॥

శ్రీరమణీ హృదయేశునకూ -
చిన్మయునకు జగదీశునకూ
నారాయణునకు నంద తనయునకు -
ధీరున కబ్ధి గంభీరునకూ ॥ శోభానే! ॥ 1

అంతర్లక్ష్య విహారునకూ -
అరిషడ్వర్గ విదూరునకూ
అంతర్యామికి అఖల స్వామికి -
చింతామణికిని శ్రీహరికీ ॥ శోభానే! ॥ 2

జాత, జరా, మృతి రహితునకూ -
సన్మోక్షశ్రీ సహితునకూ
ఖ్యాతిగ శ్రీవేంకటగిరిపతికిని -
శ్రీ తరిగొండ నృసింహునకూ ॥ శోభానే! ॥ 3

* * *

ఆదితాళం:

శోభానే! శోభనమే

రాగం: మధ్యమావతి

ఆ: సరిమపనిస

అ: సనిపమరిస

పల్లవి

సా రి స రీ ; రి ప మ ప మ మ రీ । రీ మ మ ప ప ప ప । మ ప ని ప ప మ రి స ॥
శో భా . నే . శో . భ న మే . . ప్రా భ వ యు తు న కు భా . వ జ గు రు న కు

చరణం - 1

రీ ప మ మ రి రి స స ని స మ రీ ; । ని ప ప ని ని స స రి । ప మ రి ని సా ; ॥
శ్రీ ర మ ణీ . హృ ద యే . శు న కూ . చి . న్మ యు న కు జ గ దీ . శు న కూ .

రి మ మా మ మ రి స మ రి మ ప ప ప ప ప । ప స ని స ని ప ప మ । మ ని ప మ -
నా . రా య ణు న కు నం ద త న యు న కు ధీ . రు న క . బ్ధి గం భీ . రు న

రి మ రి స ॥
కూ . . .

(శోభానే)

చరణం - 2

రీ ప మ మ రి రి స స ని̣ స మ రీ ; । ని̣ ఫ̣ ఫ̣ ని̣ ని̣ స స రి । ప మా రి నీ̣ సా ॥
అం . త ర్లి . క్ష్య వి హా . రు న కూ . అ రి ష . డ్వ ర్గ . వి దూ . రు న కూ

రి మ మ మ మ మ రి స మ రి మ పా ప పా । ప స ని స ని ప ప మ ।
అం . త . ర్యా . మి కి అ ఖి ల స్వా మి కి చిం . తా . మ ణి కి ని

మ ని ప మ రి మ రి స ॥
శ్రీ . హ రి కీ . . . (శోభానే)

చరణం - 3

రీ ప మ రి మ రి స స ని̣ స మ రీ ; । ని̣ ఫ̣ ఫ̣ ని̣ ని̣ స స రి । ప మ రి ని సా ; ॥
జా త జ రా . మృ తి ర హి తు న కూ . స . న్మో . క్ష . శ్రీ . స హి తు న కూ .

రీ మ మ మా రి స రి మ మ ప ప ప ప ప । ప స ని స ని ప ప మ ।
ఖ్యా తి గ శ్రీ వేం . క ట గి రి ప తి కి ని శ్రీ . త రి గొం . డ నృ

రి మ ప మ రి మ రి స ॥
సిం . హు న కూ . . . (శోభానే)

14. తత్త్వ సంకీర్తన

జ్యోతి వెలుఁగుచున్నదమ్మా! దాని - లోతు తెలియరాదె కొమ్మా! ॥పల్లవి॥

పాతాళ గగనకళా తీతమై సర్వ - భూతములందుఁ బ్రఖ్యాతిగఁ బరమాత్మ ॥జ్యోతి॥ అ.పల్లవి ॥

ఎవరిచేఁ జిక్కదోయమ్మా! దాని - విధ మిట్టిదని చెప్పరాదు గదమ్మా
శివకేళిలోఁ గూడి సిద్ధేందు భావమై - భువనైకమై చాల
బుధులందు నా యాత్మ ॥జ్యోతి॥ 1

మాయలో మాయైనదమ్మా! దాని - మహిమ తెలియఁగూడదమ్మా!
మాయకు లోఁగాను, మాయకు వెలిఁగాను - రేయి పగలు నొక్క
రీతిగ పరమాత్మ ॥జ్యోతి॥ 2

ఎఱుకలో నెఱుకైనదమ్మా! సర్వ - మెఱిఁగే సాక్షియై యున్నదమ్మా!
పరమాణువై, విశ్వపరిపూర్ణముగ నాత్మ - గురు చంద్రుఁడగు శ్రీతరిగొండ
నరహరి రూపమున ॥జ్యోతి॥ 3

* * *

ఆదితాళం: తి(శగతి

జ్యోతి వెలుగుతున్నదమ్మా
రాగం: లలిత

ఆ: సరిగమదనిస
అ: సనిదమగరిస

పల్లవి

ని స స ని ద మ మా మ గ రి గ । సా ; ; । ; , స ని స ॥
జ్యో . తి వె లు గు తు న్న ద . . మ్మా . . . . దీ . ని

రి గ గ గ మ మ గ మ ద ని స రి । సా ; ; । స ని ద మ ద ని ॥
లో . తు తె లి య రా . దె . కొ . మ్మా . . . .

(జ్యోతి)

అ. పల్లవి

ని ని నీ , ని ని ని స ని ద ని । సా స సా , । ; , ద మ ద ॥
పా . తా . ళ గ గ న క ళా . తీ త మై . . . స . ర్వ

రీ రి రి రీ రీ , సా , । రి మ గ రి స స । సా ని ద మ ద ॥
భూ త ము లం దు . (ప . ఖ్యా . తి గ ప ర మా . త్మ . .

(జ్యోతి)

చరణం - 1

గ మ మ మా , గా గ రి స రి । గా మా ; । ; , మ గ మ ॥
ఎ వ రి చే . చి . క్క దో . య మ్మా . . . దా . ని

మ ద దా ద ద మ గా , గ మ । ద ని నీ , ని । స రి సా ; ॥
వి ధ మె ట్టి ద ని చె . . ప్ప రా . దు . గ ద . మ్మా .

స రి రీ రి రి స రి రీ రీ । సా రీ మ గ । రి మ గ రి సా ॥
శి వ కే ళి లో గూ . . డి సి ద్దేం . దు భా . వ . మై

ని స సా , ని ద ని ద మ గా । గ మ ద ని స ని । ద మ గ ద ని ॥
భు వ నై . క మై చా . . ల బు ధు . లం . దు నా . యా త్మ .

(జ్యోతి)

చరణం - 2

గ మ మ మా , గ మ గ రి స రి । గా మా ; । ; , మ గ మ ॥
మా . య లో . మా . యై . . న ద మ్మా . . . దా . ని

మ ద ద ద మ ద నీ ని స ని రి । సా ; ; । ; ; ; ॥
మ హి మ తె లి య గూ డ ద . . మ్మా . . . . .

స రి రీ స రి రీ రీ ; । స రి రీ గ గ । రీ సా ; ; ॥
మా య కు లో . గా ను . మా య కు వె లి గా ను . .

నీ స స స స ద స ని ద మా । గ మ ద ని స ని । స ని ద మ ద ని ॥
రే యి ప గ లు వా క్క రీ తి గ ప ర మా . . . త్మా . . . . .

(జ్యోతి)

చరణం - 3

గ మ మ మా , గ మ గ రి స రి । గ గ మా ; । ; , మ గ మ ॥
ఎ ఱు క లో . ఎ ఱు కై . . న ద . మ్మా . . . స . ర్వ

మ ద దా మ ద ద ని ని ని ద ని । సా ని రీ , । సా ; ; ॥
మె ఱి గే . . సా . క్షి యై . . యు న్న ద . మ్మా . .

స రి రీ , రి రీ , రి స రి । స రి గా , గ । రి గ రీ సా ॥
ప ర మా . ణు వై . వి . శ్వ ప రి పూ . ర్ణ ము గ ఆ త్మ

ని ని సా , స ద స ని ద మ మ । గ మ ద ని స ని । ద మ గ రి సా ॥
గు రు చం . ద్రు డ గు శ్రీ . త రి గొం డ న ర హ రి రూ . ప ము న

(జ్యోతి)

15. శ్రీనివాస స్వామి

శ్రీనివాస స్వామి! సెలవీయవయ్యా!
నానా ప్రకారముల - నను - గావవయ్యా!

తెలగొప్ప నే స్వతం - త్రించినాననిమదిని
పరమాత్మ! నీవు కో-పము నుంచవలదు
సురవినుతమైన తుం-బురుకోన వీక్షించి
మఱల వచ్చెదననెడి - మతినాకు గలదు.

నీవు సంకల్పించి - నిలుపుచుండినచోట
నే వసించుట నాకు - నిష్కరుష గనుకా
దేవ! నా సంకల్ప - మే విధంబున సాగు
గోవింద! కృష్ణ! తరి - గొండనరసింహా!

* * *

ఆదితాళం: తిశ్రగతి

శ్రీనివాస స్వామి

రాగం: హంసానంది

ఆ: సగమదనిస

అ: సనిదమగరిస

పల్లవి

ని స స సా స ద ని దా ; । ని ద మ గ గా । మ గ రి సా , ॥
శ్రీ . ని వా . స స్వా మి . సె ల వీ . య వ . . య్యా .

స రి గా , గ మ ద మ గ గా । గ మ ద ని సా సా । ని రి సా ; ॥
నా . నా . ప్ర కా . ర ము ల న ను గా . . వ వ . య్యా .

చరణం - 1

రి గ గా , గ మ గ గ గా , । గ మ గ మ ద మ । ని ద మ గ గా ॥
తె అ గొ . ప్ప నే . స్వ తం . త్రిం . చి నా . . న ని మ ది ని

మ గ రీ , స ని రి సా - సా । స స సా , స । ని రీ సా , ॥
ప ర మా . త్మ నీ . వు . కో ప ము నుం . చ వ ల దు .

, ని ద మ మ ద ని స సా - ద ని । స స సా , స । సా ని రి సా ॥
. సు ర వి ను త మై . న . తుం . బు రు కో . న వీ క్షిం . చి

ని స ని ని దా ని ద మ గ గా । గ మ ద ని సా , ని । ని ద గ మ ద ని ॥
మ ర ల వ . చ్చె ద న నె డి మ తి నా . . . కు గ ల దూ . . .

(శ్రీనివాస)

చరణం - 2

రి గ గ గా , మ గ గ గ గా । గ గ మ దా , । ద మ మ గ గా ॥
నీ . వు సం . క . ల్పిం . చి ని లు పు చుం . డి న చో . ట

మా గ రి సా స స ని రి సా । సా , స స స । ని రీ సా , ॥
నే వ సిం . చు ట నా . కు ని . ష్క రు ష గ ను కా .

నీ ద ద మ ద ని స సా స స । ని స స సా స । ని స ని రి సా ॥
దే వ నా . . సం . క ల్ప ము యే . వి ధం . బు న సా . గు

ని స సా , స ద ని దా మ గ । గా మ ద ని సా నీ । ని ద గ మ ద ని ॥
గో . విం . ద కృ . ష్ణ త రి గొం డ న . . ర సిం . హా . . .

(శ్రీనివాస)

16. దరువు

బాల గోపాలం భజే ॥ పల్లవి ॥

హే మానస! బాలగోపాలం భజే ॥ ఉప పల్లవి ॥

బాలగోపాలం - భర్మ సుచేలం ॥ బాల ॥ 1

శ్రీసతి లోలం - భాసురచేలం ॥ బాల ॥ 2

మన్మథాకారం - మందరోద్ధారం ॥ బాల ॥ 3

నిగమ సంచారం - నిర్జరాధారం ॥ బాల ॥ 4

కౌస్తుభాభరణం - కంస సంహరణం ॥ బాల ॥ 5

తరిగొండాధీశం - తరణి సంకాశం ॥ బాల ॥ 6

* * *

ఏకతాళం: తిశ్రగతి

బాలగోపాలంభజే
రాగం: హిందోళం

ఆ: సగమదనిస
అ: సనిదమగస

పల్లవి

సా స ని ద ద నీ ద మా గ ॥ మా : మ ద గ మ మ గ సా ॥
బా ల గో . ప పా . లం భ జే . హే . మా . న స .

ఉప పల్లవి

స ని స స మ గ మ ని ద మ గ గ । మా : స ని ద స ని దా , ॥
బా . ల గో . . పా . . లం . భ జే . హే . మా న స . .

చరణం - 1

సా స ని ద ని ని స సా : ॥ సా ని ద ద స నీ : : ॥
బా ల గో . . పా . లం . భ ర్మ సు . చే లం . .

స మ మ మ మ గ మ ని దా : ॥ ద ని స మ గ స సా , ని ద ని దా ॥
శ్రీ . స తి లో . లం . . . భా . సు ర చే . లం . . . . .

(బాలగోపాలం)

చరణం - 2

సా̇ స̇ ని ద ని ని స̇ సా̇ ; ॥ ద స̇ స̇ ని దా ద స̇ నీ ; ॥
మ న్మ థా . . కా . రం . మం . ద రో . ద్ధా . రం .

స మ మ మ మ గ మ ని దా ; ॥ ద ని స̇ మ̇ గా̇ సా̇ ని ద మ ద ॥
ని గ మ సం . . చా . రం . ని . ర్జ రా . ధా . రం . .

(బాలగోపాలం)

చరణం - 3

స̇ స̇ స̇ ని ద ని ని స̇ సా̇ ; ॥ స̇ స̇ ని ద ద స̇ నీ ; ; ॥
కౌ . స్తు భా . . భ ర ణం . కం . స సం హ ర ణం . .

స మ మ మ మ గ మ ని దా ; ॥ ద ద ని స̇ గ̇ ని సా̇ ని ద ని దా ; ॥
త రి గొం . డా . ధీ . శం . త ర ణి సం కా . శం . . . . .

(బాలగోపాలం)

17. తత్వ కీర్తన

బ్రహ్మమేదో తెలుపరయ్యా - బ్రాహ్మణులారా! ॥ పల్లవి ॥

పరబ్రహ్మ మేదో తెలుపరయ్య - బ్రాహ్మణులారా! ॥ అను పల్లవి ॥

బ్రహ్మమేదో తెలుపరయ్యా! భ్రాంతిలేకజీవునకూ
కర్మ రహితమైనమోక్ష! గతికి పొయ్యేటందుకూ. ॥ బ్రహ్మ ॥ 1

నిర్మలాంతః కరణులగుచు - నిత్యం ఏకాక్షరం పర
బ్రహ్మ సత్యం బనుశృతిమీ - రెఱిగి నందుకూ. ॥ బ్రహ్మ ॥ 2

యజ్ఞ, క్రతువు లనుచు మీరు - యోగము, యాగము చేసి
'భర్గో దేవస్య ధీమహి సవితృ - ర్భవతి' భావం బెఱిగినందుకూ ॥ బ్రహ్మ ॥ 3

నిండు వేడుకతో తరి - గొండ భ్రమరాంబ ఊర్ధ్వ
కుండలి ప్రణవ మహత్త్వం - సుబ్రహ్మణ్యగురుడని
మీరెఱిగినందుకూ ॥ బ్రహ్మ ॥ 4

* * *

త్రిశ్రగతి: ఏకతాళం

బ్రహ్మమేదో తెలుపరయ్యా!

రాగం: రేవతి

ఆ: సరిమపనిస

అ: సనిపమరిస

పల్లవి

నీ స సా రి స స స సా స ॥ ని స స స - సా రీ ; స స ॥
బ్ర హ్మ మే దో తె లు ప ర య్య బ్రా . హ్మ ణు . లా రా . ప ర

ఉప పల్లవి

స రి స నీ ని ని స ని ప మ మ । ప మ రి స ని రి సా ; ; ॥
బ్ర . హ్మ మే దో తె లు ప రై . య్య బ్రా . హ్మ ణు లా . రా . .

చరణం - 1

రి మ మ మా మ రి మ మ మా మ । మ ప మ రి స రి మా మ మ మా ॥
బ్ర . హ్మ మే దో తె లు ప ర య్యా భ్రాం . తి లే . క జీ వు న కూ

మ ప మ ప ని ప ని స స సా స । ని ని ని స రి మ రీ స సా , ॥
క . ర్మ ర హి త మై . న మో క్ష గ తి కి పో యే . టం దు కూ .

(బ్రహ్మ)

చరణం - 2

రి మ మా మా ప మ మ మ మ మ ॥ మ ప మ రి స రి మ మా మ మా ॥
ని ర్మ లాం తః క ర ణు ల గు చు ని . త్య మే కా . క్ష రం ప ర

రీ మ ప నీ ప ని ని ని నీ ॥ ప ని ప ని రి రి రి స స సా , ॥
బ్ర హ్మ స త్యం బ ను చు శృ తి మీ . . రె రి గి నం . దు కూ .

(బ్రహ్మ)

చరణం - 3

మ ప మ రి స రి ని ని రి సా రి । మ ప మ రి స రి స ని స రి సా ॥
య . జ్ఞ క్ర తు వు ల ను చు మీ రు యో . గ ము . యా . గ ము చే సీ

స స రి మ మ మ ప మ మ మా - మ ॥ ప నీ ని ని ని ప ని నీ ని ప ॥
భ ర్గో . దే వ స్య ధీ . మ హీ - స వి తృ ర్భ వ తి భా . వం . బు

ప ని ప నీ రి సా ; ; ॥
ఎ తి గి నం దు కూ . .

(బ్రహ్మ)

చరణం - 4

మ ప మ రి స రి ని̣ రి సా - స రి ॥ మ ప మ రి స రి నీ రి సా స ॥
నిం . డు వే . . డు క తో . త రి గొం . డ భ్ర మ . రాం బ ఊ ర్ధ్వ

స స రి మ మ మ ప మ మ మా , ॥ ప ప ప ని నీ ప ని ని ని ని ప ॥
కుం డ లి ప్ర ణ వ మ . హ త్త్వం . సు బ్ర మ . ణ్య గు రు డ ని మీ .

ప ని ప నీ రి̇ సా̇ ; ; ।
రె ఱి గి నం దు కూ . .

(బ్రహ్మ)

18. దరువు

పదవే! పిలిచివత్తామూ గో - పాల బాలునీ ॥ పల్లవి ॥

ఇప్పుడూ, విదితముగా సకలమౌని - వినుత శీలునీ ॥ అను పల్లవి ॥

వలచీ, నన్ను వలపించిన - వాసుదేవుని, ఇప్పు
డలిగి, రాకయుండే మ - హానుభావునీ ॥ పదవే ॥ 1

నా కొంగుబంగారమైన - నంద కుమారునీ, మా
శ్రీకామినీమణి విమల - చిత్త చోరునీ ॥ పదవే ॥ 2

నన్నేలిన తరిగొండ - నరసింహుని, మా
వెన్నునీ, గోవిందుని - వేంకటేశునీ ॥ పదవే ॥ 3

* * *

ఆదితాళం

పదవే పిలిచివత్తాము
రాగం: ఆనందభైరవి

ఆ: సగరిగమపదపస
అ: సనిదపమగరిస

పల్లవి

ప సా ని ద పా : , మ ప మ గా రీ । సా ; ; స ని । సా మ గా రి సా ॥
ప ద వే . . . . పి లి చి వ త్తా మూ . . గో . పా ల బా లు నీ

ఉప పల్లవి

స గా రీ , రి మ ప మ పా , ప ప మ । ప ని సా , స గ రి । సా రీ స ని ద మా ॥
ఇ ప్పు డూ. వి ది త ము గా . స క ల మా . ని . వి ను త శ్రీ . లు నీ . .

(పదవే!)

చరణం - 1

1. ప ప పా , పా మ ప ని సా , స సా । సా స నీ ని సా । ; ; ; ; ॥
వ ల చీ . న న్ను వ ల పిం . చి న వా సు దే వు ని . . . .

2. ప ప పా , పా మ ప ని సా , స సా । సా స నీ ని సా । ; ; , పా ప ॥
వ ల చీ . న న్ను వ ల పిం . చి న వా సు దే వు ని . . . ఇ ప్పు

ప రీ సా - సా స ని దా ని పా - మా । గ గ రి గ మ ప మా । ; ; గ మ పా ॥
డ లి గి . రా క యుం . . డే . మ హా . ను భా . వు నీ . . . . .

(పదవే!)

చరణం - 2

పా , పా ప ప మ పా , స సా సా । పా స స సా ని ని । సా ; ; స ప ॥
నా . కొం గు బం . గా . ర మై న నం ద కు మా . రు నీ . . మా .

పా , స ని స సా ద సా నీ ద పా । మ గ రి గ మ ప మా । ; ; గ మ పా ॥
శ్రీ . కా . మి నీ మ ణి వి మ ల చి . త్త చో . రు నీ . . . . .

(పదవే!)

చరణం - 3

పా , పా ప ప మ ప నీ సా సా , । సా ని సా రి సా । ; ; ; స ప ॥
న . న్నే లి న . త రి గొం డ . నా ర సిం హు నీ . . . మా .

పా రి సా సా , నీ , ద పా , మ । మ గ రి గ మ ప మా । ; ; గ మ పా ॥
వె న్ను నీ గో . విం . దు నీ . . వేం . క టే . శు నీ . . . . .

(పదవే!)

19. కరుణా మూర్తులు

కరుణా మూర్తులు రామలక్ష్మణులు - కాపాడిరి నన్నూ ॥ పల్లవి ॥

గురుతర తుంబురుకోననుండి నే -
మరలి వచ్చునెడ మార్గములో నతి ॥కరుణా మూర్తులు॥అను పల్లవి॥

సురుచిర కనకాంబరములు, దివ్యా -
భరణము లొప్పఁగనూ
శర, చాపంబులు సవరింపుచు నా -
కిఱుగడలను, ముందర నడచుచు నతి ॥ కరుణా మూర్తులు ॥ 1

హాటక రత్న కిరీటము లమరఁగ -
నీటు చెలంగఁగనూ
తేటగు శ్యామల దేహంబులతో -
నాటిన సత్కృప నాయెడ నుంచుచు ॥ కరుణా మూర్తులు ॥ 2

తరిగొండ నృకేసరియగు వేంకట -
గిరి నాయకు కృప పరఁగఁగనూ
శరణాగత సంరక్షణ -
మరయఁగ తమ పని యనిన విధంబున ॥ కరుణా మూర్తులు ॥ 1

* * *

ఆదితాళం

కరుణామూర్తులు

రాగం: ముఖారి

ఆ: సరిమపదనిదస

అ: సనిదపమగరిస

పల్లవి

1. ; రి మ పా ; మ ప ప మ గ రి సా । సా ; రీ - మా । మా ; మా మా ॥
. క రు ణా . మూ . . . ర్తు . లు రా . మ . ల క్ష్మ . ణు లు

; రి మ పా ; పా పా పా ద మ । పా ; ; ; । మ ప ద ప ప మ గ రి ॥
. కా . పా . డి రి న . . న్నూ . . . .

2. సా - రి మ పా ; పా పా దా మా । ప నీ దా , సా । , స సా సా నీ ॥
. . క రు ణా . మూ . ర్తు లు రా . మ . ల . క్ష్మ ణు లు .

; ద రీ సా ని దా పా పా ద మ । పా ; ; ; । ; ; ; ; ॥
. కా . పా . డి రి న . . న్నూ . . . .

; మ మా ప మా గా రీ స సా , । ; స నీ సా - రీ । ; మ మా ; , ॥
. గు రు త ర తుం . బు రు . . కో . న . నుం . డి నే . .

: మ రి మ పా , ; పా దా పా । ; మ పా ద పా । మ ప ద ప మ గ రి స ॥
. మ ర లి వ . . చ్చు నె డ . మా . ర్గ ము లో . . . న తి . .

(కరుణా)

చరణం - 1

: రి మా ప మా గా రీ సా ; । ; ధ సా రి మా । ; మ మ మా ; ॥
. సు రు చి ర క న కాం . . బ ర ము లు . ది . వ్యా .

: రి మా ప పా ; ప ప దా మా । పా ; ; ; । మ ప ద ప మ గ రి స ॥
. భ ర ణ ము . లొ . ప్ప గ నూ . . . .

: రి మా ప దా సా ; స సా , । ; ద రీ స నీ । దా పా ప ద మా ॥
. శ ర చా . పం . బు లు . . స వ రిం . పు చు నా . .

: ద రీ స నీ దా పా ప ద మా । ; రి మా ప పా । మ ద ప మ గ రి సా ॥
. కి ఱు గ డ ల ను . ముం . . ద ర న డు చు . చు . న తి .

(కరుణా)

చరణం - 2

: మా , ప మా గా రీ సా సా । ; ధ సా రి మా । మా మా మా మా ॥
. హా . ట క ర . త్న కి . రీ . ట ము ల మ ర గ

; రీ , మ పా పా ; ప ద మా । పా ; ; ; । మ ప ద ప ప మ గ రి ॥
. నీ . టు చె లం . గ . గ నూ . . . .

సా రి మా ప దా సా ; సా సా । ; ద రి సా సా । దా పా ప ద మా ॥
. తే . ట గ శ్యా . మ ల . దే . హం . బు ల తో . .

; ద రీ స నీ దా దా ప ద మా । ; రి మా ప పా । మా ప మ గ రి సా ॥
. నా . టి న స . త్కృ . ప . నా . యె డ నుం . చు . చు .

(కరుణా)

చరణం - 3

; మ మా ప మా గా రీ సా ; । ; ద సా రి మా । మా ; మా మా ॥
. త రి గొం . డ నృ కే . . స రి యు గు వేం . క ట

; రి మా పా , పా పా పా పా । ; ప దా ప మా । పా ; ; ; ॥
. గి రి నా . యు కు కృ ప . ప ర గ గ నూ . . .

; రి మా ప దా సా సా సా ; । ; , దా రి సా । సా నీ దా పా ॥
. శ ర ణా . గ త సం . . . ర క్ష ణ మ ర యు గ

; ద రీ స రీ నీ దా పా పా । ; మ పా ద పా । మ ప ద ప ప మ గ రి ॥
. త మ ప ని య ని న వి . ధం . బు న నూ . . . .

సా
.

(కరుణా)

౨౦. గురునిభజించు జీవా!

గురుని భజించు జీవా! ఓ అనాది జీవా!
గురుని భజించు జీవా! పదవి నీకేమికొదువ!

అండాండములు శోధించి కుండలిని భేదించి
కొండపై నుండు జీవా! ఓ అనాదిజీవా!

బ్రహ్మాండభాండములలో! బహిరంతరముగ వెలిగే
బ్రహ్మము నీవేజీవా! ఓ అనాదిజీవా!

సత్యజ్ఞానమనంతమైన! ముక్తినిధానమైన
సత్యము నీవే జీవా! ఓ అనాది జీవా!

తరిగొండ ఆదిశేషం - వరపతి సుబ్రహ్మణ్యం
గురుడని నమ్ముజీవా! - ఓ అనాదిజీవా!

* * *

ఆదితాళం: (మ. శృతి) గురునిభజించు జీవా ఆ: సరిగరిమపదని

రాగం: నాదనామక్రియ అ: నిదపమగరిసని

పల్లవి

స స రి స స స రి స స ని నీ ; సా । స సా మ గ రి గ రి । సా ; ; ; ॥
గు రు ని భ జిం . చు జీ . . వా . వో అ నా ది జీ . . . వా . . .

గ మ మ మ మా గ మ పా పా ; ; । స ద ద ద ప ప మ మ । గ ప మా , గ రి స ॥
గు రు ని భ జిం . చు జీ వా . . ప ద వి నీ కే . . మి కొ దు వా . . .

చరణం - 1

పా ప ద ప మ గ మ పా ప ప పా ; । పా ప ద ప మ గ మ । పా పా పా ; ॥
అం డాం డం . బు లు శో . దిం చి . కుం . డ లి ని . . భే దిం చి .

సా ద ప ప మ మ మ గ ప మా ; రి స । స రి ప మ గ రి గ రి । సా ; ; ; ॥
కొం . డ పై నుం . డు జీ . వా . వో . అ నా . ది జీ . . . వా . . .

(గురుని)

చరణం - 2

ప ప పా ద ప గ మ ప ప ప పా ; , । ప ప ప ద ప మ గ మ । ప ప పా ; ; ॥
బ్ర . హ్మాం . డ భాం . డ ము ల లో . . బ హి రం . త ర ము గ వె లి గే . .

సా ద ప ప మ మ ప గా మా ; రి స । స రి ప మ గ రి గ రి । సా ; ; ; ॥
బ్ర హ్మ ము నీ . వే . జీ వా . వో . అ . నా ది . జీ . . వా . . .

(గురుని)

చరణం - 3

పా ప ద ప మ గ మ మ పా ప పా పా । పా ప ద ప మ గ మ । పా పా ; ; ॥
స త్య . జ్ఞా . . న మ నం త మై న ము క్తి ని ధా . . న మై న . .

సా ద ప ప మ మ ప గా మా ; రి స । స రి ప మ గ రి గ రి । సా ; ; ; ॥
స త్య ము నీ . వే . జీ వా . వో . అ . నా ది జీ . . . వా . . .

(గురుని)

చరణం - 4

ప ప పా ద ప గ మ పా పా ; ; । ప ప ప ద ప మ గ మ । సా పా ; ; ॥
త రి గాం . డ ఆ ది శే షం . . వ ర ప తి సు - బ్ర . హ్మ ణ్యం . .

స ద ద ప ప మ మ ప గా మా ; రి స । స రి ప మ గ రి గ రి । సా ; ; ; ॥
గు రు డ ని న . . మ్ము జీ వా . వో . అ . నా ది జీ . . . వా . . .

(గురుని)

21. శివుడంటేనేమి

శివుఁడంటే నేమి? కే - శవుఁ డంటే నేమి? ॥ పల్లవి ॥

శివ కేశవుల చిత్త - స్థితి భేద మేమి? ॥ అనుపల్లవి ॥

రతిరాజు భ్రమలచే - రట్టయ్యే దేమి?
మతిమంతుఁడైతె యీ - మతభేద మేమి? ॥ శివుఁ డంటే ॥ 1

మంచువంటిది దేహ - మని యెంచలేరు
మించుఁబోణులఁ గూడి - విఱ్ఱవీఁగేరు ॥ శివుఁ డంటే ॥ 2

ఆ మహాదేవుఁడే - అచ్యుతుఁ డాయె
శ్రీమహావిష్ణువే - శివరూప మాయె ॥ శివుఁ డంటే ॥ 3

ఈ మహాతత్త్వార్థ - మిది నిత్య మాయె
సోముఁడే నరసింహ - నాముఁడతఁ డాయె ॥ శివుఁ డంటే ॥ 4

తమకము పోదాయె - తాల్మి లేదాయె
తమగతిఁ గానక - తహతహ లాయె ॥ శివుఁ డంటే ॥ 5

స్వామి శ్రీతరిగొండ - నరహరి యాయె
సామాద్రి వాసుఁడే - శివశంభుఁ డాయె ॥ శివుఁ డంటే ॥ 6

* * *

ఆదితాళం: తిశ్రగతి

శివుడంటే నేమి

రాగం: సామ (శ్యామ)

ఆ: సరిమపదస

అ: సదపమగరిస

పల్లవి

రి సి దా ద ప పా పా - పా । మ ప మ ప దా పా । మా గ రీ , ॥
శి వు డం . టే నే మి . కే శ వు డం . . టే నే . మీ .

స స రీ స ధ సా , సా స । రి మ ప ద సా । ద మ పా ; ॥
శి వ కే శ వు లా . చి త్త స్థి తి భే . ద మే . మీ .

రి సి దా ద ప పా పా - పా । మ ప మ ప దా పా । మ గ రి మ పా ॥
శి వు డం . టే నే మీ . కే శ వు డం . . టే నే . . మీ .

చరణం - 1

మ ప పా , ప మ ప ప పా , । మా పా దా । మా గ రీ ; ॥
ర తి రా . జా భ్ర మ ల చే . ర ట్ట య్యే దే . మీ .

స స రీ , ద సా సా - సా । రి మ ప ద సా । ద మ పా ; ॥
మ తి మం . తు డై తే . యీ మ త భే . ద మే . మీ .

మా ప దా , ద స సా , స । ద స సా , స రి ద సా ; ॥
మం చు వం . టి ది దే . హ మ ని యెం . చ లే . రు .

దా రి స స రి స ద ద ప పా । మా ప మ ప దా పా । మా గ రి స రీ ; ॥
మిం చు బో . . ణు ల గూ . డి వి జ్ఞ వీ . . . గే . రు . . .

(శివుడంటే)

చరణం - 2

మ ప ప పా , పా ప పా , । మా ప ప ప ద । మా గ రీ , ॥
ఆ . మ హా . దే వు డే . అ చ్యు తు డా . యే . . .

స స స రీ ధ స స స సా , । రి మ ప ద రి స । ద మ పా ; ॥
శ్రీ . . మ హా వి ష్ణు . వే . శి వ రూ . . ప మా . యే .

ప మ ప ద సా ద స సా , స । ద స సా , స । రి ద సా ; ॥
ఈ . మ . హా . త త్త్వా . ర్థ మి ది ని . త్య మా . యే .

దా రీ స స ద ద ప పా , ప । మా పా ద ప । మా గ రీ , ॥
సో ముం . డే . న ర సిం . హ నా ముం డ త డా . యే .

(శివుడంటే)

చరణం - 3

మ ప ప ప - మ ప పా పా , । మ ప ప ద పా । మా గ రీ , ॥
త మ క ము . పో . దా యె . తా లి మి లే . దా . యే .

స స రి రి రి ధ సా స సా , । స రి మ ప ద స । దా , పా , ॥
త మ గ తి కా . . న క . త హ త హ లా . యే . . .

ప మ ప ద సో ద స సో , స । ద స స స రీ ద । సో ; ; ॥
స్వా . మి శ్రీ . త రి గొం . డ న ర హ రి యా . యే . .

దా రి సో స సో ద ద పా । మ ప మ ప దా పా । మా గ రీ , ॥
సా . మా ద్రి వా సు డే . శి వ శం . . భు డా . యే .

(శివుడంటే)

౨౨. ముత్యాల హారతి పాట

శ్రీ పన్నగాద్రివర శిఖరాగ్ర వాసునకు
పాపాంధకార ఘన భాస్కరునకూ ॥ పల్లవి ॥

ఆ పరాత్మునకు నిత్యానపాయినియైన
మా పాలి అలమేలు మంగమ్మకూ ॥ అను పల్లవి ॥

జయ మంగళం నిత్య శుభ మంగళమ్,
జయ మంగళం నిత్య శుభ మంగళమ్ ॥ పల్లవి ॥ 1

ఆనంద నిలయమం దనిశంబు వసియించి
దీనులను రక్షించు దేవునకునూ,
కానుకల నొనఁగూర్చి ఘనముగా విభుని స
న్మానించు అలమేలు మంగమ్మకూ ॥ పల్లవి ॥ 2

అలరఁగా బ్రహ్మోత్సవాదులై సంతతము
వలనొప్పు నిత్యోత్సవంబులకునూ,

పొలుపొందు విశ్వ ప్రభుత్వ మూలంబునకు,
నలువొందు వర విమానంబులకునూ ॥ పల్లవి ॥ 3

అరయ తరిగొండ నరహరి యగుచు నందరికి
వరము లొసఁగే శ్రీనివాసునకునూ,
మురియుచును విశ్వతోముఖు నిట్లు భరియించి
సిరుల వెలయుచునుండు శేషాద్రికీ ॥ పల్లవి ॥ 4

* * *

ఆదితాళం: తిశ్రగతి

జయ మంగళం

రాగం: సురటి

ఆ: సరిమపనిస

అ: సనిదమగపమగరిస

పల్లవి

రి మ పా ని ద మా గ రీ స । స స రీ , మ । పా ; ; ॥
జ య మం గ . ళం . ని త్య శు భ మం . గ ళం . .

రి మ పా ని ని నీ , నీ ని । ద ని సా స ని । రి స ని ద పా ॥
జ య మం . గ ళం . ని త్య శు భ మం . గ ళం . . . .

(జయ)

చరణం - 1

మా పా , ద మా గ రి రీ । రి మ పా , ప । పా ని మ పా ॥
శ్రీ ప . న్న గా ద్రి వ ర శి ఖ రా . గ్ర వా సు న కు

రి మ ప ని ని ని నీ నీ ని ని । రి మ ప స నీ । స స ని సా , ॥
పా . పాం . . ధ కా ర ఘ న భా . . . . స్క రు న కూ .

రి మ గ రి సా ని స నీ నీ । మా ప ప స ని । స స సా సా ॥
ఆ . ప ర మా త్మ న కు ని త్యా న పా . . యి ని యై న

రీ మ గ రి మ పా ని ద మ ప । రి మ పా ని ద । మా గ రీ , ॥
మా . పా . లి అ ల మే . లు మం . గ . మ్మ కూ . . .

(జయ)

చరణం - 2

మా పా , ద మ గ గ రీ , । రి మ పా , ప । ప ప ని మ పా ॥
ఆ నం . ద ని ల య మం . ద ని శం . బు వ సి యిం . చి

రి మ ప ని నీ ని ని నీ , ని । రి మ ప స నీ । స స ని సా , ॥
దీ . ను ల ను ర . క్షిం . చు దే . . . . వు న కు నూ .

రి మ గ రి సా ని స నీ , ని । ప మ ప నీ , । స స సా - స ప ॥
కా . ను క ల నొ న గూ . ర్చి ఘ న ము గా . వి భు ని . స .

రి మ పా ని ద ప ని మా , మ । రి మ పా ని ద । మా గ రీ స ॥
న్మా . నిం . చు అ ల మే . లు మం . గ . మ్మ కూ . . .

(జయ)

చరణం - 3

మ మ పా , ద మా మ గ రీ । మ గ మ పా , । పా ప ప పా ॥
అ ల రం . గా బ్ర హ్మో . త్స వా . దు లై . సం త త ము

రి మ ప ని నీ ప ని నీ , ని । రి మ ప ని నీ । స ని సా ; ॥
వ ల నొ . ప్పు ని . త్వో . త్స వం . . . బు ల కు నూ .

రి̇ మ̇ గ̇ రి̇ సా̇ ని స̇ నీ , ని । మా ప నీ , । సా̇ స̇ స̇ సా̇ ॥
పొ లు పొం . దు వి . శ్వ . ప్ర భు త్వ మూ . లం బు న కు

రి మ మ గ రి మ ప ప ని మా , । రి మ పా ని ద । మ గ రీ సా ॥
న లు వొం . . దు వ ర వి మా . నం . . బు . ల కు నూ .

(జయ)

చరణం - 4

మ మ పా ప ద మా మ గ రి రి । రి మా మ ప మ । పా ప ప పా ॥
అ ర య త రి గొం . డ న ర హ రి య గు చు నం ద రి కి

మ రి మ ప నీ నీ , ప ని ని । మ ప ప స నీ । స స ని సో , ॥
వ ర ము లొ స గే . శ్రీ . ని వా . . . . సు న కు నూ .

రి̇ మ̇ గ̇ రి̇ సా̇ ని స̇ నీ , ని । మ ప నీ , ని । స̇ స̇ సా̇ , స̇ ॥
ము రి యు చు ను వి శ్వ తో . . ము ఖు ని . ట్లు భ రి యిం . చి

రి మ మా రి మ ప ప ని దు పా । రి మ పా ని ద । మా గ రి సా ॥
సి రు ల వె ల యు చు నుం . డు శే . షా . ద్రి కీ . . .

(జయ)

౨౩. దరువు

నా చిన్ని కృష్ణా! - నాయన్నా! ॥ పల్లవి ॥

ఈ చందంబున - నీ నీరములో
నీ చెడుపామున - కెటు జిక్కితివో? ॥ నా చిన్ని కృష్ణా! ॥ ఉపపల్లవి॥

కటకట! నిన్నీ - కాకోదర మిపు
డిటు చుట్టెను, నే - నెటు విడిపింతుర? ॥ నా చిన్ని కృష్ణా! ॥ 1

నీ ముద్దులు, మఱి - నీ జిగి సుద్దులు
నీ మురిపెంబులు - నే నెటు మఱతుర? ॥ నా చిన్ని కృష్ణా! ॥ 2

తరిగొండ నృకే - సరి కరుణను మా
వెఱపుఁ దీర్చి నిను - విడిపింపఁగవలె ॥ నా చిన్ని కృష్ణా! ॥ 3

* * *

ఖండచాపు: (మ. శృతి) నా చిన్ని కృష్ణా! ఆ: నిసరిమపని
రాగం: పీలు అ: నిపగమగరినీ

పల్లవి

రి మ ప ని ప గా రీ , ॥ సా స ని̣ స రీ ; , ॥
నా . చి . న్ని కృ ష్ణా . నా . య . న్నా . .

నీ̣ నీ̣ ని̣ రీ స సా ॥ నీ̣ నీ̣ , రి స సా , ॥
ఈ చం . దం బు నా నీ నీ . ర ము లో .

మ రి మ పా మ ప మ గ రి ॥ రీ రి గ రి స స స రి ని̣ ॥
యీ . చె డు పా . ము న కు ఎ టు జి . క్కి తి వో . .

(నా చిన్ని కృష్ణా)

చరణం - 1

ని̣ ని̣ ని̣ నీ̣ సా సా , ॥ నీ̣ నీ̣ , రి స స స స ॥
క ట క ట ని న్నీ . కా కో . ద ర మి పు డు

ని̣ స రీ రి రీ గ రి గ ॥ రీ మ ప ని పా గా రి సా ॥
యి టు చు . ట్టె ను నే . నె టు వి . డి పిం తు రా
(నా చిన్ని కృష్ణా)

చరణం - 2

నీ̣ నీ̣ ని̣ సా స సా ॥ నీ̣ ని̣ నీ̣ రి స స సా ॥
నీ ము ద్దు లు మ ఱి నీ జి గి సు . ద్దు లు

స ని̣ స రి రి రీ రి రీ ॥ రి మ ప ని ప గ గ రి స ని̣ ॥
నీ . . ము రి పెం బు లు నే . నె టు మ ర తు ర . .
(నా చిన్ని కృష్ణా)

చరణం - 3

స ని̣ నీ̣ ని̣ సా ని̣ సా ॥ రి ని̣ ని̣ ని̣ రి సా , సా ॥
త రి గాం . డ న్న కే స రి క రు ణ ను . మా

ని̣ ని̣ స రీ రీ రీ రి ॥ రి మ ప ని ప గ రి సా , ॥
వె ఱ పు దీ ర్చి ని న్ను వి డి పిం . ప గ వ లె .
(నా చిన్ని కృష్ణా)

గమనిక : పీలు రాగం హిందుస్థానీ సంగీతంలో చాలా ముఖ్యమైన రాగం, మన కాఫీరాగాన్ని పోలియుంటుంది.

24. నందనందన! తే

నంద నందన! తే - నమో నమో ॥ పల్లవి ॥

సా, నందహృదయ! తే - నమో నమో
నందనందన! తే - నమో నమో ॥ ఉపపల్లవి॥

నారాయణ! పరిపూర్ణ సుధాకర వద
నా! మాధవ! తే నమో నమో
నారద సనక సనందన నుత పద
నళినయుగళ! తే నమో నమో ॥ నంద నందన! ॥ 1

సమర విభీషణ! సజ్జన పోషణ!
విమల చరిత! తే నమో నమో
కమనీయాంగ! వికార విరహిత! వి
నమదుద్ధర! తే నమో నమో ॥ నంద నందన! ॥ 2

వర తరిగొండ నివాస! పరాత్పర!
నరమృగవర! తే నమో నమో
గురుతర పన్నగగిరినాయక! బహు
నరపూజిత! తే నమో నమో ॥ నంద నందన! ॥ 3

* * *

ఆదితాళం: నందనందనతే ఆ: సగమపదనిస

రాగం: బహుదారి అ: సనిపమగస

పల్లవి

1. ; గా మ ప దా ని సా ని పా మా । గ మా గా , సా । గా ; ; ; ॥
. నం ద నం . . . ద న తే న . మో . న మో . . .

2. ; , గా మ ప ద ప ద ని సా ; , , ని ప మ । గ మ గా , సా । గా ; ; గా ॥
. . నం ద నం . . . . ద న తే న . మో . న మో . . సా

; . గా మ పా ద ని పా ద ని సా । స గా సా , ని ప । ద ని గ స ని ప గ మ ॥
. . నం ద హృ ద . య తే . . న . మో . న . మో . . . .

గా

చరణం - 1

; గ మ మా ; మ మా , , మ మా । పా దా నీ సా । నీ పా మా గా ॥
. నా . రా . య ణ . . ప రి పూ . ర్ణ స ధా . క ర

; ప ద ని పా , , గ మ గా , । సా గ మ పా మా । సా ; ; ; ॥
. వ ద నా మా . . ధ వ తే . న మో . . న మో . . .

; ద నీ ప పా దా నీ సా సా । ; స గా స నీ । నీ సా గా గా ॥
. నా . ర ద స న క స . నం . ద న ను త ప ద

; స గా స సా నీ పా ద ని సా । స గ సా , ని ప । ద ని గ స ని ప గ మ ॥
. న ళి న యు గ ళ తే . . న . మో . న . మో . . . .
గా (నంద)

చరణం - 2

; గ మ మా గా మా ; మా మా । ; ప దా ని సా । నీ పా మా గా ॥
. స మ ర వి భీ . ష ణ . స . జ్జ న పో . ష ణ

; ప ద ని పా , గా మా గా ; । సా గ మ పా మా । పా ; ; ; ॥
. వి మ ల చ . రి త తే . న మో . . న మో . . .

; ద నీ పా , దా నీ సా - నీ । సా ; సా స ని । సా గ స గా - గా ॥
. క మ నీ . యాం . గ . వి కా . ర . వి ర . హి త . వి

; స గ సా ; నీ పా ద ని సా । స గ సా ; ని ప । ద ని గ స ని ప గ మ ॥
. న మ దు . ద్ధ ర తే . . న . మో . న . మో . . . .
గా (నంద)

చరణం - 3

; గ మా మ మా మా ; మా మా । పా దా నీ సా । నీ పా మా గా ॥
. వ ర త రి గొం . డ ని వా . స ప రా . త్పు ర

; ప ద ని పా , ; గ మా గ సా । సా గ మ పా మా । పా ; ; ; ॥
. న ర మృ గ . . వ ర తే . న మో . . న మో . . .

; ద నీ ప పా దా నీ సా సా । ; గ సా నో , । నీ సా గా గ గ ॥
. గు రు త ర ప . న్న గ . గి రి నా . య క బ . హు

; స గ సా ; నీ పా ద ని సా । స గ సా ; ని ప । ద ని గ స ని ప గ మ ॥
. న ర పూ . జి త తే . . న . మో . న . మో . . . .
గా

(నంద)

25. శివస్తుతి

జయ చిన్మయాకార! - జయ దేవ పరివార!
జయ ఫల్గుణోద్ధార! - జయ దురిత దూరా!
జయ కలుష సంహార! - జయ భావజ విదార!
జయ జాహ్నవీదార! - జయ సుగుణసారా ॥ జయ జయా ॥ 1

జయ దీన మందార! - జయ సింధు గంభీర!
జయ మేరు సమ ధీర! - జయ భుజగ హారా!
జయ రత్న కేయూర! - జయ సత్కృపాపూర!
జయ నిగమ సంచార! - జగదేక వీరా! ॥ జయ జయా ॥ 2

జయ సత్య చారిత్ర! - జయ సన్ముని స్తోత్ర!
జయ మురాంతక మిత్ర! - జయ దివ్య గాత్రా!
జయ సంతత పవిత్ర! - జయ శక్రనుతిపాత్ర!
జయ నిటలతట నేత్ర! - జయ పంచవక్త్రా! ॥ జయ జయా ॥ 3

* * *

ఖండచాపు:

శివస్తుతి

రాగం: చంద్రకౌంస్

ఆ: సగమదనిస

అ: సనిదమగస

పల్లవి

ని ని సాఁ సఁ ని సఁ దా ద ॥ గ గ మా మ గ మ గ స స ।
జ య చి న్మ యా . కా ర   జ య దే వ ప రి వా . ర

స స గా గ మ మ మా మ ॥ గ మ ద ని ని సాఁ సాఁ , ।
జ య ఫ ల్గు ణో . ద్ధా ర   జ య దు రి త దూ రా .

సఁ గఁ గఁ గఁ గఁ సఁ గఁ గాఁ గఁ ॥ మఁ గఁ సఁ ని సఁ గాఁ గాఁ , ।
జ య క లు ష సం . హా ర   భా . వ జ వి దా ర .

సఁ గఁ మాఁ గఁ సాఁ నీ ని ॥ గ మ ద ని సఁ సఁ ని ద మ ద ।
జ య జా హ్న వీ దా ర   జ య సు గు ణ సా . రా . .   (జయ)

చరణం - 1

గ మ మా మ గ మ మా మ ॥ గ మ మ గ స గ మ మా మ ॥
జ య దీ న మం . దా ర   జ య సిం . ధు గం . భీ ర

మ గ మ ద ద మ ద దా ద ॥ గ మ ద ని ని స̇ గ̇ సా̇ , ॥
జ య మే . రు స మ ధీ ర   జ య భు జ గ హా . రా .

స̇ గ̇ గ̇ గ̇ గ̇ స̇ గ̇ గా̇ గ̇ ॥ గ̇ మ̇ గ̇ స̇ ని సా̇ గా̇ , ॥
జ య ర . త్న కే . యూ ర   స . త్కృ . పా పూ ర .

స̇ గ̇ గ̇ మ̇ గ̇ సా̇ నీ ని ॥ గ మ <u>ద ని సా̇ సా̇</u> ని ద మ గ స ॥
జ య ని గ మ సం చా ర   జ గ దే . . . క వీ . రా .
(జయ)

చరణం - 2

గ మ మా మ గ మ మా మ ॥ గ మ గ స స గా మ మ మ ॥
జ య స త్య చా . రి త్ర   జ య స . న్ము ని స్తో . త్ర

మ గ మ ద ద ద ద దా ద ॥ గ మ ద నీ సా̇ సా̇ , ॥
జ య ము రాం . త క మి త్ర   జ య ది వ్య గా త్రా .

స̇ గ̇ గ̇ గ̇ గ̇ స̇ గా̇ గా̇ ॥ స̇ గ̇ స̇ ని స̇ గ̇ గ̇ గా̇ గ̇ ॥
జ య సం త త ప వి త్ర   జ య శ . క్ర ను తి పా త్ర

స గ̇ గ̇ మ̇ గ̇ స̇ ని నీ ని ॥ గ మ ద ని స̇ ద మ గ సా ॥
జ య ని ట ల త ట నే త్ర   జ య పం . చ వ . క్త్రా . (జయ)

మాతృశ్రీ

తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్ర

తిరుమల పుణ్యక్షేత్రానికి పరిసరాల్లో ఎన్నో పుణ్యభూములు దివ్య స్థలాలు నెలకొనివున్నాయి. ఆయా పుణ్యభూముల్లో ఎందరో మహనీయులు, యోగులు, అవధూతలు జన్మించారు. అలాంటి దివ్యస్థలమే తరిగొండ. ఈ దివ్యస్థలం తిరుపతికి పశ్చిమాన వాయల్‌పాడు అనే పట్టణానికి 4 మైళ్లదూరంలో వుంది. ఈ తరిగొండ గ్రామంలో క్రీ.శ. 18వ శతాబ్ది ప్రారంభంలో కానాలకృష్ణయ్య, మంగమ్మ అనే పుణ్యదంపతులు వుండేవారు. సంతానాన్ని ప్రసాదించవలసిందని వేంకటేశ్వరస్వామివారిని వేడుకొంటూ ఆ దంపతులు వేంకటాచలానికి యాత్ర చేశారు.

కోరినవరాలరాయుడు, సంతానప్రదాత అయిన ఏడుకొండల వెంకన్న వారి కోరికను మన్నించాడు. తత్ఫలితంగా క్రీ.శ. 1730 ప్రాంతంలో వారికి ఒక పుత్రిక కలిగింది. వేంకటేశ్వరస్వామివారి దయతో పుట్టినందువల్ల ఆ శిశువుకు 'వెంగమ్మ' అని స్వామివారి పేరు పెట్టి పిలిచేవారు. వరప్రసాది అయిన వెంగమ్మ నిత్యమూ భజనలతో భక్తితో కాలక్షేపం చేసేది. గంటలకొద్దీ ధ్యానంలో మునిగిపోతూవుండేది. వెంగమ్మ పిచ్చిదో, లేక దయ్యంపట్టిందో, లేక ఏ భక్తుడో, భక్తురాలో ఇలా అవతరించిందో అని పలు పలు విధాలుగా ఆమెను చూసినవారు అనుకొనేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా ఆలస్యం చేస్తే బాగుండదని, ఏమాత్రం క్షేమం కాదని తలచిన తల్లిదండ్రులు ఆమెకు వివాహ ప్రయత్నాలు చేయడానికి ప్రారంభించారు. చిత్తూరుకు సమీపంలో నారగుంటపాళెం గ్రామానికి చెందిన ఇంజేటి వెంకటాచలపతి అనే యువకునకు ఇచ్చి బలవంతంగా పెళ్లి చేశారు. కలసి కాపురం చెయ్యకముందే దైవవశాత్తు వెంగమ్మభర్త వెంకటాచలపతి మరణించాడు. పుట్టినింటిలోనే వున్న వెంగమ్మ ఇవేమి పట్టించుకొనక, నిరంతరం శ్రీ వేంకటేశ్వరుడే తనభర్త అని తలస్తూ ఎప్పటిమాదిరే నిత్యసుమంగళిగా పూలూ, కుంకుమా, గాజులూ ధరిస్తూవుండేది.

ఈ పరిస్థితుల్లోనే తండ్రి కృష్ణయ్య మదనపల్లెవాస్తవ్యులైన రూపావతారం సుబ్రహ్మణ్యశాస్త్రి అనే గురువుగారిచేత వెంగమ్మకు 'ఉపదేశం'

చేయించాడు. బంగారుకు పరిమళం అబ్బినట్లుగా, అప్పటినుంచి భక్తి మార్గంలో వున్న ఆమె నిరంతరం ఆధ్యాత్మికోపాసనచేత పరిపూర్ణమైనది. తపస్వినిగా మారింది. ఆమె నోటినుంచి అలవోకగా కీర్తనలు వెలువడేవి. భక్తిశతకాలు ఎన్నో వల్లించేది. ఆమె రచనలను, భక్తి తన్మయావస్థను చూచినవారు ఆమెను యోగినిగా భావించి 'వెంగమాంబ' అని గౌరవంగా పిలిచేవారు. భక్తిగా ఆరాధించేవారు.

ఇది సహించని కొందరు, సంప్రదాయజ్ఞులమని విర్రవీగేవారు కొందరు ఆమెను ఆక్షేపించేవారు కృష్ణయ్య కుటుంబాన్ని వెలివేసినారు. ఇంతలో సంచారానికి వచ్చిన పుష్పగిరి పీఠాధిపతులైన శ్రీశంకరాచార్యుల వారితో వెంగమాంబ విపరీతబుద్ధినిగూర్చి, సంప్రదాయవిచ్ఛిన్నతను గూర్చి వివరించారు. పుష్పగిరి పీఠాధిపతులు ఆమెను పిలిపించారు. వెంగమాంబ కూడ టెంకాయలు, పూలు, పండ్లతో కూడినపళ్లెంతో వెళ్లింది. పీఠంపై కూర్చొనివున్న శంకరాచార్యులకు వాటిని సమర్పించింది. కాని, నమస్కారం మాత్రం చెయ్యక, ప్రక్కన మౌనంగా నిల్చొని వుండగా పీఠాధిపతులు 'అమ్మా! భర్తలేని స్త్రీ సుమంగళిగా వుండడం సంప్రదాయ విరుద్ధం కదా! నీవు ఎందుకు వాటిని పాటించడం లేదు' అని ప్రశ్నించారు. 'స్వామీ! నా భర్త శ్రీ వేంకటేశ్వరుడు. నేను నిత్య సుమంగళిని, సరే! మీరు చెప్పినట్లు తలను బోడిచేయించుకొన్న, మళ్లీ జుట్టు పెరగకుండ చెయ్యగలరా? అని ఎదురు ప్రశ్న వేసింది. దానితో నిరుత్తరుడైన పీఠాధిపతి, 'అది సరే! హైందవ ధర్మ పీఠాధిపతి అయిన నాకెందుకు నమస్కారం చెయ్యలేదు? అని మరో ప్రశ్న వేశాడు. వెంగమాంబ వెంటనే 'స్వామీ! మీరు లేవండి! మీరు కూర్చున్న పీఠానికి నమస్కారం చేస్తా'నని చెప్పి, ఆయన పీఠాన్నుండి ప్రక్కకు తొలగిన అనంతరం అలాగే చేతులు జోడించి వందన మాచరించింది. అంతే! ఫెళఫెళమని చప్పుళ్లతో ఆ పీఠం కాలుతూ భస్మమై పోయింది. పీఠాధిపతి ఆ హఠాత్సంఘటనకు భీతిల్లి, తాను బ్రతికి బయటపడినందులకు సంతసిస్తూ - వెంగమాంబను నిశితంగా పరిశీలించి కొనియాడుతూ 'ఆమె దైవాంశ సంభూతురాలు. మహాయోగిని అయిన ఆమెకు కట్టుబాట్లు అనవసరం. ఆమె ఇచ్చవచ్చినట్లు వుండనీయండి! ఆమెను సేవించి తరించండి!' అని చెప్పి వెళ్లిపోయినారు.

ఒకరోజు ఆ గుళ్లోని ఆంజనేయస్వామి విగ్రహందాపున ధ్యానం చేసుకుంటున్న వెంగమాంబను చూచి సహించలేని అర్చకులు 'ఏ క్షేత్రానికో వెళ్లి తపస్సుచేసుకోక, మా ప్రాణం తింటున్నావు గదే!'- అంటూ ఆమె తలజుట్టు పట్టుకొని బయటికి లాగినారు. ధ్యానభంగమై, ఆమె చూచినచూపులకు బిక్కచచ్చిన అర్చకులు ఆమె పాదాలపై పడి శరణువేడినారు. అర్చకుని నోటినుండి వెలువడిన పలుకులు దైవ ప్రేరితాలుగా భావించి, ఇంచుమించు ఇరవై ఏండ్ల పడుచు అయిన వెంగమాంబ తత్క్షణమే తరిగొండను విడిచిపెట్టి, అరణ్యామార్గంగుండా పయనించి, తిరుమల కొండను చేరుకొంది. ఆ పరమభక్తురాలు తొలిసారిగా తిరువేంకటాద్రిని దర్శించిన ఆ శుభసందర్భంలో- దివ్యాతిదివ్యమైన ఆ క్షణంలో ఆమె నోటినుండి జాలువారిన తిరుమలక్షేత్ర కమనీయ దృశ్యం ఇది!

"ఘన గోపురములు ప్రాకార మంటపములు
తేరులు, సత్పుణ్యతీర్థములును
కమలాప్తకిరణ సంకలితంబులై ప్రకా
శించుచుండెడు హేమశిఖరములును
పావన పరివార దేవతాలయములు
మహిమనొప్పు విరక్త మఠవరములు
రంగదుత్తుంగ మాతంగ తురంగముల్
కొమరారు బహుసాధు గోగణములు

ముద్దుగా బల్కు శుక, పికములును, నీల
కంఠములును మరాళసంఘములు మఱియు
ఫలవనంబులు తులసికాదళ సుమములు
క్రిక్కిరిసియుండు వేంకటగిరి పురమున

అప్పురియందు దివ్యతర
హాటక కుంభ విరాజమానమై
యొప్పు విమాన మధ్యమున
నుత్తమపూరుషుడై మహాత్ముడై

ఒప్పుల కుప్పయై ధర మ-
హోన్నతుడై వెలుగొందుచుండు మా
అప్పుడు వేంకటేశ్వరు
డహర్నిశమున్ కమలా సమేతుడై."

- శ్రీ వేంకటాచల మాహాత్మ్యము

తొట్ట తొలుత తిరుమలక్షేత్రాన్ని చేరుకొన్న వెంగమాంబ శ్రీస్వామి వారిని దర్శించి కీర్తించింది. అలాగ ప్రతిరోజా శ్రీనివాసుని సేవించు కొనేది. వెంగమాంబ ఆశువుగా హృద్యమయిన పద్యాలతో, శతకాలతో వేంకటేశ్వరుని కమనీయంగా, భక్తిరసార్ద్రంగా పరవశించి స్తుతించేది. ఈమె భక్తితత్పరతకు ఎందరో తన్మయులయ్యేవారు. ఆధ్యాత్మికమగు వర్చస్సుకు ఆకర్షితులై వందన మాచరించేవారు.

ఇలాంటి సమయంలోనే ఆ పరమభక్తురాలు తిరుమలక్షేత్రంలోనే స్థిరంగా వుండేట్లుగా తనను అనుగ్రహిస్తూ, ఒక ఆవాసస్థలాన్ని చూపించ వలసిందిగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పరిపరివిధాలుగా ప్రార్థించింది. ఆనాటి రాత్రి ఆలయ ప్రాంగణంలో నిద్రిస్తూవున్న వెంగమ్మకు కలలో శ్రీస్వామివారు కనవడి 'వెంగవమ్మా! మహిమాన్వితమైన ఈ వేంకటాచలక్షేత్రంలో నీవు వుండదలిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. కాని, నా వక్షఃస్థలంలో కొలువైవున్న వ్యూహలక్ష్మిని వేడుకో, ఆమె సమ్మతించినచో నీవు దండిగా వుండవచ్చు'నని ఆదేశించినాడు. తెల్లవార లేచిన వెంగమ్మ ఆశ్చర్యపడి ఆనందంతో శ్రీస్వామివారి ఆజ్ఞగా అలమేలుమంగమ్మను ఉపాసించి, తిరుమలలో వుండేందుకు దయ జూపమని ఆర్తిగా అడిగింది, వినమ్రంగా వేడికొనింది.

శ్రీస్వామివారు తన ఆంతరంగిక భక్తుడైన స్వామీ హథీరాంబావాజీ వారి శిష్యపరంపరకు చెందిన మహంతు మఠానికి అప్పటి అధిపతి అయిన ఆత్మారాందాసుజీకి (క్రీ.శ. 1745-50 ప్రాంతంలో) ప్రేరణ కలిగించాడు.

ఆత్మారాందాసుజీ స్వయంగా వెంగమాంబ దగ్గరికి వెళ్లి 'అమ్మా! భగవంత్సంకల్పం ఏమిటోకాని, మీకు తిరుమల కొండమీద నివాసాన్ని

ఏర్పాటు చెయ్యవలసిందని ప్రేరణ కలుగుతున్నది. దయచేసి నా ద్వారా ఏర్పాటు చేయబడుతున్న సదుపాయాన్ని స్వీకరించి, భక్తపరదుడైన శ్రీవేంకటేశ్వరుణ్ణి సేవిస్తూ భక్తులను కూడ తరింపజేయగలరని ప్రార్థించినాడు. పిదప శ్రీవారి తూర్పుమాడవీధి చివర ఈశాన్యమూలలో శ్రీవారి రాతిరథం పక్కన ఒక పూరిగుడిసెను నిర్మించి ఇప్పించినాడు. అంతేకాదు, శ్రీవారి ఆలయంలోని వంటశాలను, పిండివంటల తయారీని పర్యవేక్షిస్తూవున్న శ్రీవేంకటేశ్వరుని తల్లియగు వకుళమాత పేరుతో ఒక పడి బియ్యాన్ని, అందుకు సరిపడే ఇతర వంటవస్తువులను ప్రతిరోజూ తరిగొండ వెంగమాంబకు పంపునట్లుగా మహంతు ఆత్మారాందాసుజీ తీర్మానించినాడు.

తిరుమలలో ఆశ్రయం గురించి నిశ్చింత అయిన పిమ్మట వెంగమ్మకు మరొకచింత పట్టుకొంది. అది ఎంతకు ఎడతెగని చింత. అదే ఏడుకొండలవానిమీద చింత! ఆ చింతతోనే ఎప్పుడూ ఆనందనిలయాన్ని అంటిపెట్టుకొని వుండేది.

ప్రతిరోజూ ఉదయం శ్రీవారి మూలమూర్తి అలంకరణకు పూలమాలల్ని సమర్పించాలనీ, ప్రతి సాయంత్రం చివరగా స్వామివారికి కర్పూర నీరాజనం ఇవ్వాలనీ భావించేది.

ఇలాంటి తరుణంలోనే తిరుమలస్వామి సేవల్లో ప్రముఖంగా పాలుపంచుకొంటూవున్న పరమభక్తులైన తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయులు తరిగొండ వెంగమాంబను గూర్చి, ఆమె మహిమలను గూర్చి, ఆమె భక్తి రచనలను గురించి విన్నారు. పైగా వెంగమాంబ తమ నందవరీక శాఖకు చెందిన దగుటవల్లా, పరమభక్తురాలగుటవల్లా తాళ్లపాకవారు ఆమెను ఆహ్వానించి, ఉత్తరమాడవీధిలో శ్రీవరాహస్వామి ఆలయం వెనుక తాము నివాసం ఉంటున్న తమ ఇంటిలో కొంతభాగాన్ని ఆమె వుండటానికి ఉచితంగా ఇచ్చారు. ఆ నాటినుంచి వెంగమాంబ పూరిల్లు వదలి తాళ్లపాక వారి అండన చేరింది.

వెంగమ్మ తులసీప్రియుడైన తిరుమలేశునికోసం తులసీవనాన్ని పెంచదలచింది. ఇంటికి ఉత్తరాన ఎత్తైన ప్రదేశంలో ఒక తులసీ బృందావనాన్ని

ఏర్పాటు చేసింది. అందుకోసం ఒక దిగుడుబావిని తవ్వించింది. కాని ఆ బావిలో అడుగున విశాలమైన బండ అడ్డు తగిలింది. వెంగమాంబ ఆ బావిలోనికి దిగి ఆ బండను పూజించి గంగాభవానిని ప్రార్థించి, పైకి వచ్చింది. వెంటనే బావిలోని బండ బీటలు వారి గంగమ్మ పెల్లుబికింది. వెంగమాంబ చూపిన మహిమకు ప్రజలంతా వేనోళ్లపొగడి హారతు లిచ్చారు. ఆ దిగుడు బావి నీటిని పారించి, తీరికవేళల్లో వెంగమ్మ తులసీబృందావనాన్ని పెంచింది. ఎన్నో పూల మొక్కలు కూడ నాటింది. ఆ తోట ద్వారా సేకరించిన పూలను, తులసీదళాలను మనోహరంగా దండలుగా కూర్చి ప్రతిరోజూ ఉదయం శ్రీస్వామివారి మూలమూర్తుల అలంకరణకు సమర్పించేది. శ్రీవారి సహస్రనామార్చనకు తులసీదళాల్ని సమకూర్చేది. అలాగే ప్రతి సాయంత్రం స్వయంగా హారతి పళ్లెం తీసుకొని ఆనందనిలయానికివెళ్లి, స్వయంగా శ్రీస్వామివారికి హారతిని జరిపించేది.

తీరికవేళల్లో వెంగమ్మ తులసీవనంలో ఒక పెద్ద చదునైన బండపై కూర్చొని భక్తుల పాలిటి ఆశ్రితపారిజాతమై భాసిస్తూవున్న శ్రీనివాసుని గూర్చి కవిత లల్లేది. పాటలు గానం చేస్తూ కాలక్షేపం చేసేది.

ఇలా ఆయమ్మలేఖినినుండి జాలువారిన "విష్ణుపారిజాతం" అనే యక్షగానం శ్రీస్వామివారిని కీర్తించే గంధర్వగానమై వరలింది. ఈ యక్షగానం ఆమె రచించిన ఇతర రచనలవలెనే తరిగొండ లక్ష్మీనృసింహునికీ, తిరుమలేశ్వరునికీ అభేదంగా అంకితం కావింపబడింది.

తరిగొండ వెంగమ్మ చూపుతూవున్న మహిమలవల్లా, రాస్తూవున్న భక్తిరచనలవల్లా ఆమెమీద తిరుమలవాసులకు, యాత్రికులకు, అత్యంతభక్తి ప్రపత్తులు ఏర్పడినాయి. సాక్షాత్తు శ్రీనివాసుడే ఆమెతో మాట్లాడేవాడనీ, ఆమె గానాన్ని పరవశించి వింటాడనీ, ఒక్కొక్కసారి నాట్యం చేసేవాడనీ, ప్రచారం కలిగి ఆ వెంగమ్మను సాక్షాత్తు వేంకటేశుని అంశ కలిగిన మహనీయురాలిగా భావించి కీర్తించి తరించేవారు. ఆమె చేత ఆశీస్సులను పొందడం, సాక్షాత్తు స్వామివారి అనుగ్రహాన్ని పొందినట్లేనని భావించేవారు.

ఆమె ఇంటి ప్రక్కనే అక్కారాంవెంకట్రామదీక్షితులు అనే శ్రీవారి సర్కారు అర్చకులు వుండేవారు. సంపదతోపాటు బంధుబలగమూ,

అంగబలమూ, మందీ మార్బలమూ సహజంగానే చేరిన అక్కారాం దీక్షితులు తిరుమలలో ప్రముఖులుగా పరిగణింపబడుతూ వుండేవారు. అందువల్ల, అహంకారమూ, గర్వమూ, దర్పమూ అన్నీ ఆ అర్చకుణ్ణి ఆశ్రయించాయి. అంతే! నిత్యమూ తన లోకంలో తానూవుంటూ, ఒకరి జోలికిపోకుండా శ్రీనివాసుని సేవల్లో జీవితాన్ని పండించుకుంటూ వున్న వెంగమ్మను చూచి అక్కారామయ్య అక్కసు పట్టలేక నిందించేవాడు. 'వినాశకాలే విపరీత బుద్ధిః ' - అన్నట్లు అర్చకుని బుద్ధి రాను రాను మరింతగా వక్రించింది. ప్రతిరోజు ఉదయం, రాత్రి ఆమె తులసివనంలో పడేట్టు ఎంగిలివిస్తళ్లు వేయించేవాడు. ఈ దుష్టచర్యను ఆమె ఓర్పుతో సహించి, ఒకటి రెండుమారులు మంచిగా చెప్పిచూచింది. కాని 'కుక్కతోక వంకర' అన్నట్లు అర్చకుని పరిస్థితి అలాగే కొనసాగుతూ వుండేది.

ఒకనాడు వెంగమాంబ తిరుమల శ్రీనివాసప్రభువునకు పూలమాలలు సమర్పించి, అర్చనాదులు అయిన తర్వాత శ్రీవారి ప్రసాదాన్ని స్వీకరించి, భక్తిరసార్ద్ర చిత్తయై ఆనందిస్తూ ఇల్లు చేరుకొంది. పెరటిలో ఒక పీఠంపై కూర్చొని, అక్కడినుంచే సూర్యకోటి భాసమానంగా ప్రకాశిస్తూవున్న ఆనందనిలయవిమాన శిఖరాన్ని తదేకంగా చూస్తూ ధ్యాననిమగ్నఅయింది. ఆ యమ సమాధిస్థితిలోకి వెళ్లి, ఆనందబాష్పాలు రాలుతూవుండగా బాహ్యస్మృతిని వీడింది. అలాంటి స్థితిలో ప్రక్క ఇంటిలోని అర్చకులు, ఆతని బందుగులు భోజనాలు ముగించి, తమ పెరటిలోనుండి ఎంగిలివిస్తళ్లు వెంగమ్మ తులసివనంలోనికి విసరివేసినారు. సరిగ్గా ఆ ఎంగిలాకులు ధ్యాననిమగ్నయైన వెంగమ్మమీద పడ్డాయి.

శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఎవరైనా తనను తిట్టినా, దూషించినా ఏమీ అనడట! అన్నీ భరిస్తాడట! కాని తన భక్తులనుమాత్రం ఎవరైనా సరే ఏ మాత్రం దండించినా, దూషించినా, హింసించినా అణుమాత్రమైనా సహించడట! ఆ భక్తులు క్షమాబుద్ధితో వదలిపెట్టినా, ఆ భగవంతుడు మాత్రం వారిని శిక్షించిగాని వదలడు.

అలాగే, వెంగమ్మమీద పులి విస్తరాకులు పడగానే ధ్యానభంగమైంది. వెంటనే వెంగమ్మను వేంకటేశుడు ఆవహించినాడు. అంతే! వెంగమ్మ కళ్లు

ఎర్రబడ్డాయి. తీవ్రమైన దృక్కులతో అక్కారాం దీక్షితులను చూస్తూ! 'ఓరీ పాపీ! నేటితో నీ వంశం సరి! నేటితో సమూలంగా కుప్పకూలిన వృక్షంవలె నశింతువుగాక!' - అని శపించింది. ఆమె ఉద్వేగంతో ఊగిపోయింది. వెంగమాంబ శాపాగ్నికి మిడతలవలె ఎక్కడివారక్కడ రక్తం క్రక్కుకుంటూ కూలబడ్డారు. ఇలా అర్చకులు బంధుసమేతంగా యమయాతనలు పడుతూ వుండగా, వారిలో అర్చకులవారి కుమారుడొక్కడు అలాగే కాళ్లీడ్చుకుంటూ, మరణావస్థలో వెంగమ్మను శరణువేడినాడు. రక్షించమని ప్రాధేయపడినాడు. అప్పటికి వెంగమ్మ తీవ్రత తగ్గి 'ఇప్పటినుంచి మీవంశంలో ఒక్కడొక్కడు మాత్రమే మిగులుగాక!' అని శాపతీవ్రతను తగ్గించింది. ఆ వచ్చినవాడు 'బ్రతుకుజీవుడా!' అంటూ బతికి బట్టకట్టినాడు. ఆనాటినుంచి తిరుమల శ్రీవారి సర్కారు అర్చకుల ఇంటిలో ఒక్కరు మాత్రమే జీవిస్తూ వంశం కొనసాగుతూ వున్నది.

అది బ్రహ్మోత్సవ సమయం. శ్రీవారి అర్చక శిఖామణులు అత్యంత విశిష్టమైన అమూల్యములైన వజ్రవైడూర్యమరకత మాణిక్యాది నవరత్నాల ఆభరణాలతో శ్రీవేంకటేశ్వరుని దివ్యమంగళమూలవిరాణ్మూర్తిని మనోహరంగా అలంకరించారు. ఇంకా, సుగంధసుమనోహరమైన విరుల దండలతో వెంకన్నమూర్తిని నయనాభిరామంగా తీర్చిదిద్దారు. అలాంటి సమయంలో పరమభక్తురాలు అయిన వెంగమాంబ పూలమాలతోనూ, హారతి పళ్లెంతోనూ వచ్చి కర్పూరనీరాజనాన్ని తనివితీరా సమర్పించింది. కన్నులారా ఆనాటి కొండలరాయుని వింత వింత సోయగాల్ని దర్శిస్తూ, మైమరచిపోయింది.

ఇది ఏమాత్రం సహించలేని అర్చకులు 'ఎంత భక్తురాలైనా ఇదేమి వింత! వితంతు స్త్రీ, వేంకటేశునికి హారతి ఇవ్వడమా! తగుదునమ్మా అని అర్చకులను మించి, తానే అర్చకురాలైనది. ఎంత అపచారం, అపచారం! అమంగళి అయిన స్త్రీ పూలూ, కుంకుమా ధరించి, సింగారించుకొని వచ్చి నిత్య కల్యాణమూర్తి అయిన పెరుమాళ్లను పూజించకపోతే, స్వామివారికి ఒరిగేది ఏమిలేదు, తరిగేది లేదు. నేటికి సరే! రేపటినుంచి ఈమెను కోవెల

లోనికి రానీయకూడదు' -అని వెంగమ్మకు వినబడేట్టుగా నిందించారు. ఆ మాటలు విన్న వెంగమ్మ నిరుత్సాహంగా ఇల్లు చేరింది.

అర్చకులమాటలు విన్న వెంగమాంబ ఆలయానికి రాకుండా వుండటం, ఆనందనిలయునికి ఆందోళన కలిగించింది. 'రేపు, వస్తుంది, మాపు వస్తుంది, తులసిమాలలు సమర్పిస్తుంది, హారతిని ఇస్తుంది' - అని ఎదురుచూచి, ఎదురుచూచి భక్తురాలికోసం నిరీక్షించాడు ఏడుకొండలవాడు. అర్చకులకు మళ్లీ బుద్ధి చెప్పదలంచాడు; మరోమారు ఆమె గొప్పదనాన్ని చాటదలచినాడు. అంతే!

మరునాడు బ్రహ్మోత్సవంలో చివరిరోజు. శ్రీవారి తేరు ప్రారంభమైంది. శ్రీదేవీ భూదేవీ సమేతంగా మలయప్పస్వామి రథారూఢుడై తిరుమల వీథుల్లో అశేషజనవాహినికి దర్శనమిస్తూ క్రీగంట అందరినీ అనుగ్రహిస్తూ బయలు దేరాడు. ఈ రథోత్సవం క్రమంగా దక్షిణ, పశ్చిమ మాడ వీథుల్లో ఏ అంతరాయం లేకుండా సాగింది. ఇక ఉత్తరమాడ వీధిలో తేరు ముందుకు సాగుతూ తరిగొండ వెంగమాంబ ఇంటిముందు ఉన్నపళంగా ఆగిపోయింది. అర్చకులు, ఆలయ అధికారులు, యాత్రికులు, తిరుమలవాసులు రథాన్ని కదిలించడానికి శతవిధాల ప్రయత్నించారు. ఆనందనిలయుని రథం వారి దృష్టికి మేరుపర్వతం మాదిరి గోచరించి, ఆవగింజంతయినా కదలలేదు గాని, అందరికీ శ్రమమాత్రం మిగిలింది. ఇలా గంటలకొద్దీ కాలయాపన జరిగింది. ఈ ఆలస్యంవల్ల ఆలయ కార్యక్రమాలకు భంగం కలిగింది. జరిగిన ఈ ఆటంకానికి ఎన్నోవిధాల ఆలోచించిన పెద్దలు, ' ఏ భక్తులకో, మహనీయులకో కష్టం కలగడంవల్లా, వాళ్లమనస్సు నొప్పిపడినందువల్లా, ఇలా జరిగి వుండవచ్చు'నని తీర్మానించారు. ఇలా నిశ్చయించడంతోనే అర్చకులకు వారం క్రిందట తాము తరిగొండ వెంగమాంబను దుర్భాషలాడటం, అప్పటినుంచి ఆమె ఆలయానికి రాకపోవడం - స్ఫురణకు వచ్చింది. 'ఇది నిజమే కావచ్చు. ఎందుకంటే ఈ రథంకూడ వెంగమ్మ ఇంటిముందే ఆగిపోయింది'-అని అనుకుంటూ బిర బిర అర్చకస్వాములు వెంగమ్మ ఇంటిలోనికి వెళ్లి సాష్టాంగ నమస్కారం చేసి, 'తల్లీ! నీవు వచ్చి హారతి ఇచ్చి స్వామిని ప్రార్థిస్తే రథం ముందుకు

కదులుతుంది. మమ్ము క్షమించవమ్మా! తల్లీ!'-అని ప్రాధేయపడగా, నేను 'ప్రార్థిస్తే, హారతిస్తే రథం కదులుతుందని మీరు విశ్వసిస్తే తప్పక అలాగే చేస్తాను' అంటూ వెంగమాంబ హారతి పళ్లెంతో బయటికివచ్చి, జగత్కల్యాణ చక్రవర్తి అయిన శ్రీనివాస ప్రభువునకు కర్పూరనీరాజనం ఇచ్చి, నిరాటంకంగా ముందుకు కదలమని ప్రార్థించింది. అంతే, సప్తగిరులవంటి రథం సునాయసంగా జర జర ముందుకు సాగింది. ఆనాటి నుంచి అర్చకులు మరింత భక్తి ప్రపత్తులతో ఆమెను ఆహ్వానిస్తూ, ఆమె వచ్చేంతవరకు వేచివుంటూ ఆమెచేత స్వామివారికి కర్పూర నీరాజనాల్ని ఇప్పించేవారు.

ప్రతిరోజూ ఉదయం తులసిమాలల సమర్పణ, మధ్యాహ్నం కవితా వ్యాసంగం, సాయంత్రం కర్పూరనీరాజనం, రాత్రి ఏకాంత సేవానంతరం ఇంటిలోనే తిరుమల స్వామివారితో సత్సంగము - ఇలా సాగుతూవుండింది వెంగమాంబ దినచర్య.

వెంగమాంబ రచనలలో అత్యంత విశిష్టమయినదీ అగ్రగణ్యమయినదీ "శ్రీ వేంకటాచలమాహాత్మ్యము" అనే పద్యకావ్యం. జగత్కల్యాణ చక్రవర్తి అయిన శ్రీ వేంకటేశ్వరుని మహిమాన్వితమైన దివ్యగాథను వివరించే ఈ గ్రంథం, సుమారు రెండువేల పద్యగద్యాలతో ఆరు ఆశ్వాసాలు కలిగి అలరారుతూ వుంది. వేంకటాచలక్షేత్రంలో..... కథానాయకుడైన శ్రీ వేంకటేశ్వరుడు ప్రత్యక్షసాక్షిగాను, ఏకైక శ్రోతగానువుంటూ ఊఁ కొడుతూ వుంటే, పరమభక్తురాలు అయిన వెంగమాంబ గళంనుండి పెల్లుబికి, ఆయమలేఖినినుండి జాలువారిన రసవత్ప్రవాహప్రబంధమే "శ్రీ వేంకటాచల మాహాత్మ్యము".

మహాభక్తురాలూ, కవయిత్రీ, మహామహిమాన్వితురాలు అయిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబను నిరంతరం దర్శించే యాత్రికజనం నానాటికీ పెంపొందసాగింది. కొందరు ఆమెను దర్శిస్తేచాలు, జన్మ ధన్యమవుతుందని వచ్చేవారు, మరికొందరు ఆమెచేత ఆశీస్సులను పొందాలని వచ్చేవారు, ఇంకొందరు ఆమె చేసిన భక్తిరచనల గురించి వచ్చేవారు...., ఇలా నిత్యమూ తిరుమల యాత్రికులు స్వామిదర్శనంతోపాటు, వెంగమాంబ దర్శనం కూడ చేసుకొనడానికి వచ్చేవారు. ఇందరితో ఇన్నివిధాలా

దర్శించవచ్చే యాత్రిక జనం, భక్తజనంచేత క్షణం తీరికలేకుండా, తన ఆధ్యాత్మికసాధనకు భంగం కలుగుతుండగా, వెంగమాంబ దీనికి ఏదో ఒక పరిష్కారమార్గం అన్వేషించాలని అనుకొంటూవుండగా ఆ రాత్రి యథాప్రకారం, ఆమె వద్దకు ఆనందనిలయుడు వచ్చాడు.

'ఏమిటి నా బంగారుతల్లీ! నేడు అన్యమనస్కవై నన్ను గమనించని కారణం ఏమిటి? విడమరచి చెప్పు' - అని స్వామివారు అడిగారు, అంత వెంగమాంబ "శ్రీనివాసా! రాను రాను పెరుగుతున్న జనసందోహం సందడివల్ల నా ధ్యానానికి, నా సాధనకు భంగం కలుగుతూ విసుగువస్తున్నది. ఇక భరింపలేను. నన్ను నీలో ఐక్యం చేసుకొనవే పరంధామా!" అంటూ బ్రతిమలాడింది. బహువిధాల ప్రార్థించింది.

'ఇంకా కొంతకాలం ఈ వేంకటాచలక్షేత్రంలో నీవు తపస్సాధన చెయ్యవలసింది. అందుకు అనువుగావుండే ఏకాంతమైన దివ్యస్థలాన్ని నీకు చూపిస్తా'నని చెప్పి శ్రీనివాసుడు క్షణంలో ఆలయానికి ఉత్తరాన 12 మైళ్ల దూరంలోగల తుంబురుతీర్థానికి వెంగమాంబను చేర్చాడు. అక్కడ ఒక గుహను చూపుతూ "వెంగమ్మా! నీవు రోజా పగలంతా నిశ్చింతగా తపస్సాధన చెయ్యి! రాత్రిపూట ఇదిగో, ఈ గుహలోని బిలమార్గం ద్వారా ఆనందనిలయంలోనికి ఏతెంచి నన్ను ఆరాధించవలసింది' -అంటూ ఆనతిచ్చాడు. ఆనాటినుంచి బంగారువాకిళ్లు మూసివేసిన తర్వాత తుంబురుతీర్థంలోని గుహయందలి బిలమార్గంద్వారా వెంగమ్మ రాత్రి ఆలయానికి వస్తూ , ప్రతిరాత్రి శ్రీస్వామివారిని అర్చించేది, ఆరాధించేది. ఇలా కొన్ని రోజులు గడిచాయి. పిదప అర్చకులు రాత్రి తాము చేసిన అర్చనలోని పూలు, పక్కకు తీసివేయబడి వుండడం, శ్రీస్వామివారి మూర్తియందు కొత్త పూలు వుండడం గమనించి, రాత్రివేళలో ఎవరో భక్తులువచ్చి మళ్లీ పూజిస్తూ ఊహించారు. బహుశా తిరుమల నుంచి అదృశ్యమై ఎక్కడికో వెళ్లిన వెంగమాంబే ప్రతిరాత్రి వచ్చి శ్రీవారిని అర్చిస్తూ వుండవచ్చునని బహువిధాల భావించారు.

అయినా, ఈ విషయాన్ని శోధించి తీరవలసిందేనని భావించి, చివరకు అప్పటి మహంతు, ఏకాంతసేవానంతరం, బంగారువాకిళ్లు

మూయడానికి ముందే శ్రీవారి ఆలయంలో ప్రవేశించి, ఒకమూల నక్కి ఆగంతుకులకోసం కంటిలో వత్తి వేసికొన్నట్లుగా నిరీక్షిస్తూ వుండినాడు. సరిగ్గా అర్ధరాత్రి సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి పాదాలముందు ప్రదేశంలో ఒక బిలమేర్పడి, అందుండి అద్భుతమైన తేజస్సులు వెదజల్లుతూవుండగా పరమభక్తురాలు అయిన వెంగమాంబ పూజాద్రవ్యములతో పైకి వచ్చింది. అంతే! ఆ అద్భుతప్రకాశాన్ని చూడలేక, వెంగమాంబదర్శనంతో ఆశ్చర్యపోయి, మూర్ఛపోయినాడు మహంతు!

తెల్లవార సుప్రభాతానంతరం అర్చకస్వాములు బంగారువాకిళ్ల తెరవగా, మూర్ఛపడియున్న మహంతును సేదతీర్చి, అనునయించి ప్రశ్నించారు. నోట మాట రాక, మాటలాడలేక, నిదానంగా, ఆ మహంతు వెంగమాంబరాకను, ఆమెను పూజను గూర్చి తెలియజేశాడు. ఆ భక్తురాలు ఇందే, ఈ తిరుమలలోనే ఎక్కడో వుంటూ రోజూ, వచ్చి పూజించి వెళ్లుతున్నదని చెప్పాడు. దీనితో భక్తులు మళ్లీ ఆమెకోసం తిరుమల గుట్టలు, పుట్టలు, కొండలు, కోనలు గాలించ సాగారు.

ఇదే సమయంలోనే తిరుమల క్షేత్రానికి ఒక విచిత్రమైన విప్రుడు వచ్చాడు. అతనికి కళ్లూ, నోరూ తప్ప మిగతా శరీరమంతా పుండ్లతో చీమూ నెత్తురులు కారుతూ, దుర్వాసనలతో కంపు కొడుతూ వుండినాడు. భార్యాపిల్లలు, బంధువులు, ఊరివారు ఆతనిని చూసి, దరిజేరనీయక నిందించేవారు; తిట్టేవారు. 'దూరం దూరం' అంటూ ఛీదరించుకొనేవారు. పాపం ఆ బాపడు తన ప్రారబ్దకర్మకు చింతిస్తూ శరీరబాధకన్నా , తనబంధువులు పెట్టే మానసిక బాధలకు ఓర్వలేక, తనవారిని, తన వూరిని విడిచిపెట్టి, చివరిగా శ్రీనివాసుని దర్శించి ప్రాణాలను వదలాలని సంకల్పించి తిరుమలకు వచ్చాడు. ఆ దివ్యక్షేత్రంలోకూడ విచిత్రమైన భయంకరమైన కుష్టురోగ పీడితుడైన ఆ బాపణ్ణి, యాత్రికులు, ఆలయ అధికారులుకూడ వెడలగొట్టారు. ఇక, గత్యంతరంలేక ఒకవైపు శరీరబాధ, మరోవైపు మానసికబాధ, ఇంకోవైపు ఆకలి దప్పుల బాధ- ఇలా మూడుబాధలు ఒక్కసారిగా ముప్పిరిగొనగా, వేంకటాచలంక్షేత్రంలోనే ఆత్మహత్య చేసుకొనవలెననే దృఢ సంకల్పంతో అందందు తిరుగుతూ, చివరకు

తుంబురుకోనకు చేరుకున్నాడు. ఇలా నానాప్రయాసల కోర్చి అక్కడికి దేకుతూ వెళ్లిన ఆ విప్రునికి శరీరబాధ దుస్సహమై భరించలేక 'గోవిందా! ఏడుకొండలవాడా! ఈ బాధ భరించలేకున్నాను స్వామీ! నాప్రాణాలు తీసివేసి, ఈ కష్టాలను తొలగించుస్వామీ! ఏడుకొండలవాడా! వేంకటరమణా! వేంకటరమణా!' అంటూ బిగ్గరగా రోదించినాడు. ఆ నిర్జనారణ్యంలో ఆ బ్రాహ్మడి ఏడుపు ఆ తుంబురుకోనంతా ప్రతిధ్వనించింది. అచ్చటి గుహలో తపస్సు చేసుకుంటూవున్న వెంగమాంబ చెవిలో ఈ ఆర్తనాదం పడింది. బయటికి వచ్చి విప్రుని దీనావస్థను చూచి జాలిపడింది. 'స్వామీ! వేంకటేశా! ఈ దీనుని ఆర్తిని పోగొట్టుమో దేవా!' అంటూ వెంగమ్మ వేంకటేశుని ప్రార్థిస్తూ, ఆకలి దప్పులచే, శరీరబాధచేత డస్సియున్న ఆ బ్రాహ్మడికి తినడానికి మంచి రుచికరములైన పండ్లను ఇచ్చింది. ఎన్నినాళ్లనుండో తిండిలేక కనీసం పలకరించే దిక్కులేని ఆ పాంథుడు, తనపాలిటి ఏ భాగ్యదేవతో, ఏ వనదేవతో-అని భక్తిగా ఆమెకు నమస్కరిస్తూ, ఆమె ఇచ్చిన ఫలాలను ఆవురావురుమంటూ కడుపారా తిన్నాడు. పిదప వెంగమాంబ 'అయ్యా! నీ ఆర్తి నేటితో సరి. ఇక్కడ నన్ను చూసినట్లుగా ఎవరితోను, ఏ సమయంలోను, ఎక్కడా చెప్పకుసుమా! ఒకవేళ నోరు జారావో, నీ తల వేయివక్కలు అవుతుంది జాగ్రత్త!' అంటూ కళ్లుమూసుకోమని చెప్పింది. అలా కళ్లుమూసుకున్న వ్యక్తి, కళ్లు తెరచేంతలో తిరుమల శ్రీవారిఆలయం పక్కన స్వామిపుష్కరిణిలో తేలాడు. లేచిన ఆ బ్రాహ్మడు తన శరీరాన్ని తడిమిచూచుకొని ఆశ్చర్య పడ్డాడు. అదే సమయంలో పుష్కరిణిలో స్నానం చేస్తున్న భక్తులు పుష్కరిణిలో తేలిన భక్తునిచూచి ఆశ్చర్యపడ్డారు. పుష్కరిణిలోనుంచి పుట్టినందువల్ల అతన్ని 'పుష్కరిణీజుడ'ని పిలుస్తూ ఆతని విషయాలను గుచ్చి గుచ్చి అడిగేవారు. ఆ పుష్కరిణీజుడు కూడ వెంగమాంబ పెట్టిన ఆంక్షవల్ల భీతుడై నోరు మెదపక, తిరుమలక్షేత్రంలోనే ఉంటూ వుండేవాడు.

మరికొందరు భక్తులు ఇంతకుముందు రోగ పీడితుడై తిరుగుతున్న బ్రాహ్మడే ఈ పుష్కరిణీజునిగా గుర్తించి, ఆతను పొందిన ఈ కాయ సిద్ధికి ఆశ్చర్యపోతూ కానుకలిచ్చేవారు. నమస్కరించేవారు. తమకు అట్టి సిద్ధిని,

ఉపదేశించవలసిందని ప్రార్థించేవారు. 'వినాశ కాలే విపరీత బుద్ధిః' -అన్నట్లు ఈ పొగడ్తలకు ఉబ్బిపోయిన పుష్కరిణీజుడు, తనకు అకారణంగా వచ్చిన ఆరోగ్య సంపదకు అహంకరించి, చాలాకాలం గడిచింది కదా, ఏమవుతుందిలే- అన్న నిర్లక్ష్యంతో తుంబురుకోన ప్రాంతంలో తాను వెంగమాంబను చూచినట్లు, ఆమె దయవల్లే ఇలా మారినట్లు వెల్లడించినాడు. అంతే ఆ క్షణంలోనే ఆ బాపని తల ముక్కలు చెక్కలై, విగతజీవి అయ్యాడు. తపస్సంపన్నులైన మహనీయుల వాక్కులు ఎన్నటికిని వృథా కావు కదా!

ఆ విధంగా మళ్లీ వెంగమాంబ ఉనికి తెలిసిన భక్తులు, యాత్రికులు ఆమెనుగూర్చి వెదకటానికి ప్రారంభించారు. ఆమెను దర్శించటానికి అర్రులు చాచారు. ఆమెతో మాట్లాడటానికి కుతూహల పడ్డారు. ఆమెనుండి ఆశీస్సు లందడానికి ఆనందంతో అడవంతా గాలిస్తూ ఆమె ప్రశాంతతకు, ఏకాంతతకు భంగం కలిగించారు.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆజ్ఞననుసరించి, సహస్రచంద్రదర్శనం చేసిన వృద్ధతపస్విని తరిగొండ వెంగమాంబ తుంబురుకోన విడిచి, మళ్లీ తిరుమల తిరువీథుల్లో అందరికీ కనపడింది. భక్తులకు దర్శనమిచ్చి ఆనందింపజేసింది. పిదప తనకు కాలమాసన్న మైనదని, శ్రీ వేంకటేశ్వరుడు తనను పిలుస్తున్నాడని, అందువల్ల సమాధిలోనే వుంటూ సిద్ధి పొందుతానని- అందరికీ ఎరుక పరిచింది. సరిగ్గా నేటికి (1999) 182 ఏండ్లక్రిందట, అంటే ఈశ్వరనామ సంవత్సరంలో, శ్రావణ మాసంలో శుద్ధ నవమినాడు సమాధిలో ప్రవేశించింది. వెంగమ్మ సజీవంగా సమాధిలో ప్రవేశించిన అనంతరం శిష్యులు ఆమె ఆజ్ఞప్రకారం సమాధిని సుగంధ ద్రవ్యాలతో మూసివేసి, దానిపైన తులసీ బృందావనాన్ని నిర్మించారు. ఆనాటినుంచి నిత్యమూ భక్తులు ఆమె సమాధిని సేవిస్తూ వుండినారు. క్రీ.శ. 1817లో సమాధి నిష్ఠురాలై సిద్ధిపొందిన వెంగమాంబవారి బృందావనాన్ని నేటికీ తిరుమలక్షేత్రంలో శ్రీవరాహస్వామివారి ఆలయానికి ఉత్తరం దిక్కున - అంటే తాళ్లపాకవారి, తరిగొండవెంగమ్మగారి ఇంటికి దగ్గర్లోనే ఉత్తరం దిక్కున వందగజాల దూరంలోవున్న వెంగమాంబ తోటలో దర్శించవచ్చు. ఈనాడు ఆమె బృందావనంపైన, ఆమె తొట్టతొలిగా తిరుమల చేరుకున్న సమయంలో

దారిలో ఆమెను రక్షించిన ఆంజనేయస్వామివారి చిన్న విగ్రహం కూడ ప్రతిష్ఠింపబడివుంది.

భక్తులపాలిటి పెన్నిధి అయిన బాలాజీ అనుగ్రహంతో ఎప్పుడైనా, శ్రీవారి ఏకాంతసేవలో ప్రత్యక్షంగా పాల్గొనే భాగ్యం కలిగినట్లైతే, తరిగొండవెంగమ్మ ముత్యాలహారతి వెలుగుల్లో ప్రకాశించే శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్యమంగళ విరాణ్మూర్తిని, ఆ వెంటనే శయనమండపంలో, బంగారు తూగుటుయ్యాలలో యోగనిద్ర కుపక్రమించే భోగశ్రీనివాస పెరుమాళ్ల దివ్యదర్శనాన్ని కన్నుల పండువుగా చేస్తూ, ఆ వేంకటేశ్వరస్వామివారితోపాటు తరిగొండ వెంగమాంబవారిని స్మరిస్తూ ధన్యులు కండి! జీవితాన్ని పునీతం చేసికోండి!! ప్రత్యక్షంగా ఏకాంత సేవలో పాల్గొనే మహదవకాశాన్ని కల్గించమని ఆ జగత్కల్యాణ చక్రవర్తిని ప్రార్థిస్తూ, అంతవరకు, అంటే, ఈ క్షణంనుంచే కన్నులుమూసికొని ప్రతిరాత్రీ ఆనందనిలయంలో వున్నట్లుగానే భావిస్తూ, తరిగొండ వెంగమాంబవారి "ముత్యాలహారతి" వెలుగుల్లో ముచ్చటగా మురిపిస్తూ, మైమరపిస్తూ వున్న కొండలరాయని కోటి సూర్యప్రభా భాస సమానమైన ఆ దివ్యమూర్తిని దర్శిస్తూ, పరమయోగిని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబగారి మంగళహారతి పాటతో, మనం అందరం గొంతు కలుపుదాం! ఆ గోవిందుని నిండైన మెండైన అనుగ్రహానికి పాత్రులమవుదాం!

"మంగళ మలమేలుమంగ చిత్తాబ్జ
సారంగ! యిదె నీకు జయమంగళంబు!
సురుచిరగుణ! నీకు శుభ మంగళంబు!
సద్గురుండగు నీకు సర్వమంగళము!!"

గోవిందా! గోవిందా!! గోవింద!!!

(జూలకంటి బాలసుబ్రహ్మణ్యం రచించిన "హరికొలువు" ఈ జీవిత చరిత్రకు ఆధారం.)

* * *